https://epaper.dksaardyamlochaatimpu.com




E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సార్థ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 17 | సంచిక : 294 | ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ | ఆదివారం, ఆగస్టు.23, 2026 | పేజీలు : 8 | వెల : రూ.1/-

## తెలంగాణ అభివృద్ధికి
# అడ్డంకులు సృష్టిస్తోంది..

### కేంద్రంపై మంత్రి పొన్నం ఫైర్..




**సిద్దిపేట,ఆగస్టు 22:** తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందంటూ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్తే అనుమతి నిరాకరించడం కేంద్రం నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సందర్భంగా కేంద్రం తీరుపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. దీనిపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.'పల్లె పల్లెకు పొన్నం అన్న- పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో మంత్రి పొన్నం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెబుతున్న 'వికసిత్ భారత్-2047' లక్ష్యం నెరవేరాలంటే ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణకు న్యాయంగా రావాల్సిన ఆర్థిక సహకారం, నిధుల విషయంలో కేంద్రం సానుకూలంగా వ్యవహరించాలని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం రాష్ట్ర బీజేపీ నాయకులు ఎందుకు గళమెత్తడం లేదని మంత్రి ప్రశ్నించారు. కేంద్రం పక్క రాష్ట్రాలకు నిధులు ఇస్తున్నప్పు డు తెలంగాణకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని వారిని సూటిగా శ్నించారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రం తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కేంద్రం కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం 'పల్లె పల్లెకు పొన్నం అన్న- పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మంత్రి పొన్నం వెల్లడించారు.

## లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో
# లివర్‌పూల్ ప్రతినిధుల భేటీ



హైదరాబాద్, ఆగస్టు 22 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లండన్‌లో పర్యటిస్తున్నారు. లండన్‌లో పలువురు ప్రతినిధులతో సీఎం భేటీ అవుతున్నారు. ఈ మేరకు తెలంగాణ అభివృద్ధిపై చర్చిస్తున్నారు.శనివారం లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్, ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎంతో లివర్‌పూల్ ప్రతినిధులు చర్చించారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి లివర్‌పూల్ ప్రతినిధులు ఆసక్తి చూపిస్తున్నారు. లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, క్రియేటివ్ ఎకానమీపై భాగస్వామ్యం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌కు లివర్‌పూల్ ప్రతినిధుల బృందం అక్టోబర్‌లో రానుంది. హైదరాబాద్ పర్యటనలో లివర్‌పూల్ భాగస్వామ్యంపై అధికారిక ఒప్పందానికి సన్నాహాలు చేస్తున్నారు.లండన్ ఇంపీరియల్ కాలేజీతో తెలంగాణ భాగస్వామ్యంపై చర్చలు జరిగాయని సీఎం సలహాదారు కె. రామకృష్ణారావు తెలిపారు. ఇంపీరియల్ కాలేజీని సందర్శించామని అన్నారు. ఆ కాలేజీ ప్రతినిధులతో విద్యా సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించామని వెల్లడించారు. తెలంగాణలో షార్ట్‌టర్మ్, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులపై పరిశీలిస్తున్నామని అన్నారు. పరిశోధన, విద్యార్థులు - అధ్యాపకుల మార్పిడిపై ఇంపీరియల్ ఆసక్తి చూపిస్తోందని వివరించారు.ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఇంపీరియల్ ప్రతినిధులకు ఆహ్వానించామని రామకృష్ణారావు చెప్పారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ జరుగుతుందని తెలిపారు. బిజినెస్ విద్యలో ప్రపంచ ప్రఖ్యాత సంస్థగా ఇంపీరియల్ కాలేజ్‌కి పేరొందని వెల్లడించారు. అంతర్జాతీయ విద్యా కేంద్రంగా తెలంగాణ అభివృద్ధికి భాగస్వామ్య చర్చలు జరిగాయని వివరించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ విద్యా కార్యక్రమాలకు కొత్త అవకాశాలు కల్పిస్తున్నట్లు రామకృష్ణారావు పేర్కొన్నారు.

## గచ్చిబౌలిలో కుప్పకూలిన
# ఏడంతస్తుల భవనం.. ఇద్దరి మృతి



హైదరాబాద్, ఆగస్టు 22 : హైదరాబాద్‌లోని మాదాపూర్ సర్కిల్ పరిధి గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో శనివారం ఏడంతస్తుల భవనం కుప్పకూలింది. కేవలం 50 గజాల స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా పక్కకు వాలి సమీపంలోని వైట్ ఫీల్డ్ అపార్ట్‌మెంట్‌పై కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ పాక్షికంగా దెబ్బతింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. రమణారెడ్డి అనే మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఆ వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. మృతిచెందిన వారిని మధ్యప్రదేశ్‌కు చెందిన మహబత్, ఉమేశ్‌గా గుర్తించారు. ఈ సంఘటన స్థలానికి హైడ్రా, డీఆర్‌ఎఫ్ టీమ్స్ చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. సీఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనం నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఈ నిర్మాణానికి సీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులిచ్చి ఈ భవనాన్ని యజమాని నిర్మిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.అక్రమంగా ఈ బిల్డింగ్ నిర్మాణాన్ని ఖాజా అనే వ్యక్తి చేపట్టాడు. అంజయ్య నగర్‌లో అత్యంత ప్రమాదకర స్థాయిలో భవనాలను నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఖాజా నిర్మిస్తున్న అక్రమ భవనంపై పలుమార్లు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు ఫిర్యాదు చేశారు. రెండేళ్ల క్రితం ఇదే అంజయ్య నగర్‌లో ఐదు అంతస్తుల భవనం పక్కకు ఒరిగింది.

## మేడిగడ్డ 7వ బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత డొల్ల..
# తేల్చేసిన సీడబ్ల్యూపీఆర్‌ఎస్ నివేదిక



**హైదరాబాద్,ఆగస్టు 22:**కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ నాణ్యతపై మరో విస్మయకర అంశం వెలుగులోకి వచ్చింది. రెండేళ్ల క్రితం కుంగిపోయిన బ్యారేజీలోని 7వ బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత అత్యంత పేలవంగా ఉన్నట్లు పుణేకు చెందిన సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్‌ఎస్) తన నివేదికలో స్పష్టం చేసింది. బ్యారేజీ పునరుద్ధరణ పనుల అంచనాలో భాగంగా నిర్వహించిన వివిధ పరీక్షల్లో ఈ చేదు నిజం వెల్లడైంది. సీడబ్ల్యూపీఆర్‌ఎస్ నిర్వహించిన అల్ట్రాసోనిక్ పల్స్ వెలాసిటీ, రీబౌండ్ హ్యామర్ పరీక్షల్లో 7వ బ్లాక్‌లోని 16 నుంచి 21వ సంఖ్య గల పియర్‌లలో కాంక్రీట్ నాణ్యత అత్యంత తక్కువగా లేదా అనుమానాస్పదంగా ఉన్నట్లు తేలింది. ముఖ్యంగా పియర్-19లో గరిష్ఠంగా 73.3 శాతం, పియర్-18లో 65.5 శాతం, పియర్-20లో 61.1 శాతం మేర నాణ్యత లోపాలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. నిర్మాణంలో నాణ్యత లోపించడం, నీటి ప్రవాహ ఉద్ధృతికి కాంక్రీట్‌లో ఖాళీలు ఏర్పడటమే 2023లో ఈ బ్లాక్ కుంగిపోవడానికి ప్రధాన కారణమై ఉండవచ్చని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో, 7వ బ్లాక్ పునరుద్ధరణకు సంబంధించి మరిన్ని లోతైన పరిశీలనలు, అదనపు పరీక్షలు నిర్వహించాలని సీడబ్ల్యూపీఆర్‌ఎస్ సిఫార్సు చేసింది. అయితే, మేడిగడ్డలోని 1నుంచి 6 వరకు,8వ బ్లాక్‌లలో కాంక్రీట్ నాణ్యత సంతృప్తికరంగానే ఉందని నివేదిక వివరించింది. అలాగే, అన్నారం బ్యారేజీలో ఎటువంటి నాణ్యత లోపాలు తలెత్తలేదని, సుందిళ్ల బ్యారేజీలోనూ కాంక్రీట్ నాణ్యత స్థిరంగానే ఉందని నివేదిక వెల్లడించింది

# గ్రీన్‌కార్డు కోసం కొత్త దరఖాస్తు ఫారం




వాషింగ్టన్: అమెరికా గ్రీన్‌కార్డు కోసం కొత్త దరఖాస్తు ఫారం వచ్చే నెల నుంచి అమల్లోకి వస్తుందని యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్, ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్(యూఎస్‌సీఐఎస్) ప్రకటించింది. పాత వెర్షన్‌లను ఉపయోగించి చేసిన దరఖాస్తులను సెప్టెంబర్ 18 తర్వాత తిరస్కరించనున్నట్లు వెల్లడించింది. శాశ్వత నివాసాన్ని నమో దు చేసుకోవడానికి లేదా హోదాను మార్చుకోవడానికి ఉద్దేశించిన కొత్త ఫారం ఐ--485 అమల్లోకి రానున్నట్లు తెలిపింది. ఇది సెపట?టంబర్ 18 నుంచి అమల్లోకి వచ్చే కొత్త పబ్లిక్ చార్జ్ నిబంధనలకు అనుగుణంగా ఉంటుందని స్పష్టంచేసింది. 2025 జనవరి 20 నాటి వెర్షన్ ఫారం ఐ--485ని తిరస్కరిస్తా మని పేర్కొంది. ఈ పాత వెర్షన్‌ను సెప్టెంబర్ 18కి ముందే పోస్ట్‌మార్క్ చేసినా లేదా ఎలక్ట్రానిక్ పద్ధతిలో సమరి?పంచినా ఆమోదం పొందుతుందని తెలియజేసింది.

## ఢిల్లీలో మళ్లీ నిరసన సెగ..
# ఈ సారి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా..




**న్యూఢిల్లీ,ఆగస్టు 22:** దేశ రాజధాని ఢిల్లీలో మళ్లీ నిరసన చెలరేగింది. ఇటీవలే విద్యావ్యవస్థలోని అక్రమాలకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు ఆందోళనలతో దేశం అట్టుడికిపోయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు నిరసనకారులు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కదం తొక్కారు. జంతర్ మంతర్‌లో 'రిజర్వేషన్ హటావో' పేరుతో ఆందోళనలు చేపట్టారు. బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది నిరసనకారులు ఇందులో పాల్గొన్నారు. వీరిలో పలువురు రిజర్వేషన్లను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేయగా, కొందరు ఆర్థిక అసమానతల ఆధారంగా రిజర్వేషన్లను కేటాయించాలన్నారు. సుమారు 5.4 మిలియన్ల ఫాలోవర్లున్న ఓ ఇన్‌స్టాగ్రామ్ పేజీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం కొనసాగింది. ఆగస్టు 21 తేదీన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గళం విప్పాలని ఆ పేజీ ఇదివరకే పోస్ట్ పెట్టింది. జంతర్ మంతర్‌లో ఆందోళనల నేపథ్యంలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. రిజర్వేషన్ హటావో ఆందోళన్ కార్యక్రమాన్ని సాయంత్రం 4 గంటల వరకు రామ్‌లీలా మైదానంలో నిర్వహించుకునేందుకు తొలుత అనుమతిచ్చారు. కానీ ఒకరోజు ముందు నిరసన వేదికను మార్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎక్కడికీ వెళ్లేది లేదని, తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకు జంతర్ మంతర్‌లోనే శాంతియుతంగా ఆందోళన చేపడతామని నిరసనకు నాయకత్వం వహిస్తున్న అభిషేక్ అగ్నిహోత్రి చెప్పారు. బిహార్ నుంచి ఆందోళనలో పాల్గొన్న ప్రత్యూష్ గౌర్ అనే వ్యక్తి రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకించారు. వాటిని బలవంతంగా ప్రజలపై రుద్దుతున్నారన్నారు. దీనివల్ల ఎక్కువ మార్కులు సాధించిన జనరల్ కేటగిరీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన చెందారు. ప్రభుత్వాలు నిరసనల తరువాతే ప్రజలు డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవడం సరికాదన్నారు. పాలకులు ప్రజా సమస్యలపై కాకుండా మతాలు, కులాలపై శ్రద్ధ పెడుతున్నారని వ్యాఖ్యానించారు.



# కార్మికుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడు ఏఐటీయూసీ ముందుంటుంది

### ఎశమేని గణేష్‌కు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సన్మానం



కోరుట్ల,ఆగస్టు22,(డీకే చాటింపు)ఇటీవల జరిగిన ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా మహాసభల్లో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎశమేని గణేష్, సంయుక్త కార్యదర్శి ఎండి ఉస్మాన్, కౌన్సిల్ సభ్యుడు కాతా వినయ్‌లను మెట్‌పల్లి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కులు, వారి సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల సంక్షేమం, వారి హ క్కుల పరిరక్షణకు సంఘటిత పోరాటాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎశమేని గణేష్ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి మరింత బలంగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు మరోసారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఆకుల ప్రవీణ్, మొరపు చిరంజీవి,వాజీద్ ,మాజీ కౌన్సిలర్,బంగారుకాళ్లకిషోర్,జియా,ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేల్పుగొండ క్షేత్రంలో ఘనంగా అన్నదానం: భక్తుల హర్షం



జనగామ/జఫర్‌గఢ్, ఆగస్టు 22 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేల్పుగొండ శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా సాగుతోంది. శ్రావణ మాస శనివారం సందర్భంగా స్వామివారి దర్శనార్థం సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులకు శనివారం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సుధా మధురమైన అన్నదాన వితరణపై మహారాష్ట్రలోని సోలాపూర్, హైదరాబాద్, కరీంనగర్ తదితర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు తీవ్ర సంతృప్తిని, హర్షాన్ని వ్యక్తం చేశారు.ప్రతి ఏటా శ్రావణమాసంలో వచ్చే శనివారాల్లో జఫర్‌గఢ్‌లోని పశ్చిమ గుట్టపై వెలసిన స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. ఇందులో భాగంగానే ఈ శనివారం కూడా సోలాపూర్, హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా అన్నదాన కమిటీ అధ్యక్షులు చిట్టిమళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నేడు సుమారు వెయ్యి మందికి పైగా భోజన సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. భక్తుల ఆకలి తీర్చడంలో లభించే తృప్తి అమూల్యమైనదని, అన్నదాన వితరణపై భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పాలకుర్తి రాజన్న, ప్రతినిధులు బోనగిరి నాగరాజు, బెలిదె హరిశంకర్, గందె మురళీ, కొనిశెట్టి వెంకన్న, అంచూరి శ్రీనివాస్, బోనగిరి శ్రవణ్ కుమార్, అంచూరి యుగందర్, బెలిదె సీతారామయ్య, పట్టూరి శ్రీధర్, అంచూరి శ్రీరాములు, గందె సోమన్న, అంచూరి కమల, గందె అనిత, ఇమ్మడి మాధవి, దాంశెట్టి శ్రావ్య, సమత తదితరులు పాల్గొని సేవలందించి, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడి రేసులో సామిడి గోపాల్ రెడ్డి



రంగారెడ్డి, ఆగస్టు 22 (డీకే చాటింపు) కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో జిల్లా కొత్త అధ్యక్షులు నియామకాంపై అభిప్రాయసేకరణ మరియు బైయోడేటా తీసుకొనే కార్యక్రమం జెరిగింది ఈ కార్యక్రమా నికి ఏఐసీసీ సెక్రటరీ మోహన్ , అబ్జార్వర్స్, టూరిస్ట్, చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి,ఎమ్మెల్యే రాగమయి, శ్రీనివాస్ రావు విచ్చేసారు వారితిపాటు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచన్న గారి లక్ష్మా రెడ్డి. తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ ఎల్ బి నగర్ ఇంచార్జి మధు యాష్ కి గౌడ్ హాజరైయారు అనంతరం టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు. సామిడి గోపాల్ రెడ్డి తన బైయోడేటాను ఇంచార్జి లకు అందిస్తూ 26సంవత్సరాల సినియార్టీని మరియు నేను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాకు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమం లో ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 కాంగ్రెస్ నాయకులు జిల్లా కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందించాలి

### ఎకరానికి మూడు యూరియా సంచులు ఇవ్వాలి

### ఈ.ఆర్.ఫౌండేషన్ ఛైర్మెన్ ఈరవత్రి రాజశేఖర్



ఆర్మూర్ విలేకరి ఆగస్టు 22(డి కే చాటింపు ) ఆర్మూర్ పట్టణంలో శనివారం రైతన్నలు చేపట్టిన ఆందోళనకు ఈ.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ మద్దతు తెలిపారు. యూరియా యాప్ వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆర్మూర్ ప్రాంత రైతాంగం చైతన్యవంతులని ఆయన చెప్పుకొచ్చారు. యూరియా లేకపోతే పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. అన్నదాతలకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎకరానికి మూడు యూరియా సంచులు ఇవ్వాలని ప్రభుత్వాలను, నాయకులను కోరారు. అన్నదాతల పట్ల నిర్లక్ష్యం సరికాదన్నారు. యూరియా విషయంలో ప్రభుత్వాలు, పాలకుల నిర్లక్ష్యాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. ఇకనైనా రైతన్నల ఆవేదనను ప్రభుత్వాలు అర్థం చేసుకొని సరిపడా యూరియా అందించాలన్నారు. రైతులు పండించే పంటలను కాపాడాలన్నారు. రైతులకు 100 శాతం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు తాము ఎప్పుడు మద్దతుగా ఉంటామని ఈ.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ.ఆర్. ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రాంచందర్, నూకల శేఖర్, వినోద్, దినేష్, శ్రావణ్, కర్తన్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

### శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, ఆగస్టు 22 (డీకే చాటింపు) వికలాంగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం,కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి:ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి,దివ్యాంగులకు న్యాయం చేయాలని ఎన్‌పిడిఓ -- నెట్వర్క్ శీట పర్సన్స్‌విత్ డిశబిలిటీ ఆర్గనైసేషన్స్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగులకు సంబంధించి ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో పలువురు వికలాంగులచే సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలు అంశాలు ప్రస్తావనకు రావడం జరిగింది.ఎన్నికల హామీలు అమలు చేయాలి,వికలాంగులకు న్యాయం చేయాలని సుధీర్ రెడ్డి గారు అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పలువురు వికలాంగులు పాల్గొన్నారు.



# పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనలపై కాంగ్రెస్ స్పష్టత

**-మంత్రి వివేక్ వ్యాఖ్యలను వక్రీకరించడం బి ఆర్ ఎస్ దివాళాకోరుతనానికి నిదర్శనం- విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం.. రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థులను రెచ్చగొట్టడం సరికాదు- బీఆర్ఎస్ నేతల అసత్య ప్రచారాలను తిప్పికొడతాం.. - విద్యార్థులకు నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది- క్యాతనపల్లి మునిసిపాలిటీ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్**





క్యాతన్ పల్లి (డీకే చాటింపు): రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనలను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని క్యాతనపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ ఆరోపించారు. క్యాతనపల్లి మునిసిపాలిటీ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడారు...పారిశ్రామిక రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో పాతబడిన సాంకేతిక సిలబస్‌తో విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడం కష్టమవుతుందని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపడుతోందని వివరించారు.ఏఐ, రోబోటిక్స్, ఆటోమేషన్, ఆధునిక తయారీ సాంకేతికతలు వంటి భవిష్యత్ రంగాల్లో విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించడం ద్వారా వారికి మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ కళాశాల వద్ద విద్యార్థులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు మరియు మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి స్వయంగా అక్కడికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడటం అభినందనీయమని అన్నారు.విద్యార్థుల సమస్యలను, సందేహాలను మంత్రి స్వయంగా విని, ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల ఉద్దేశ్యాన్ని వివరించారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి నష్టం జరగదని మంత్రి వారికి భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. ఆ క్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడిన మాటలు వక్రీకరించడం బీఆర్ఎస్ దివాళాకోరు రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు కేటీఆర్ , తన అనుచరులు చేస్తున్న అసత్య ప్రచారాలు, దుష్ప్రచారాలు, సోషల్ మీడియా ట్రోలింగ్‌లను వెంటనే నిలిపివేయాలని హెచ్చరించారు.విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం విద్యార్థులను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును రాజకీయ ప్రచారానికి ఉపయోగించుకోవడం బాధ్యతారాహిత్యమని అన్నారు.జీవో నంబర్ 97 ద్వారా పాలిటెక్నిక్ నైపుణ్యాభివృద్ధి వ్యవస్థను ఆధునికీకరించి శక్తి స్కీం ద్వారా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో అనుసంధానం చేసే చర్యలను ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. విద్యార్థులు సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారం ఆధారంగా తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు.డిప్లొమా విద్యార్థులకు ఉన్నత విద్యలో కొనసాగేందుకు లెటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశించే అవకాశం యథావిధిగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. విద్యా వ్యవస్థపై బీఆర్ఎస్ నాయకులు మాట్లాడే ముందు తమ పదేళ్ల పాలనలో జరిగిన పరిణామాలను గుర్తు చేసుకోవాలని సూచించారు. గ్లోబరీనా సంస్థకు సంబంధించిన ఇంటర్మీడియట్ పరీక్షల అవకతవకల వ్యవహారం, విద్యార్థుల ఆత్మహత్యలు, గ్రూప్-1 పరీక్షల రద్దు వంటి పరిణామాలు రాష్ట్ర ప్రజల జ్ఞాపకాల్లో ఇంకా ఉన్నాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, వారిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకుండా ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలపై నిర్మాణాత్మక సూచనలు చేయాలని బీఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు. విద్యార్థుల భవిష్యత్తు విషయంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని, ఆధునిక సాంకేతిక విద్య ద్వారా తెలంగాణ యువతకు దేశ, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు దాముక శిరీష, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్,అధికార ప్రతినిధి మొట్టె సుధాకర్, పట్టణ ఉపాధ్యక్షురాలు సృజన, ప్రధాన కార్యదర్శులు గోపు రాజం, ఏల్పుల సత్యనారాయణ, అధికార ప్రతినిధి రాజ్ కుమార్, కార్యదర్శులు పైడాకుల శ్రీనివాస్, నర్రా శ్రీనివాస్, వెనిగల శ్రీనివాస రావు, నాయకులు జోగుల వెంకటేశ్వర్లు, దాముక రమేష్, పచ్చిక లక్ష్మారెడ్డి, నరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆన్లైన్లో పంట వివరాలు నమోదు చేసుకోవాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్... -నారాయణపేట మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు...**





నారాయణపేట,(డీకే చాటింపు): రైతులు ఆన్లైన్లో పంట వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ రైతులకు సూచించారు.నారాయణపేట మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి శనివారం పాల్గొని రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ వానకాలం పంట వివరాలను డిజిటల్ క్రాప్ బుకింగ్ మొబైల్ యాప్లో సర్వేయర్ల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు.రైతులు పంట రకాలు, సర్వేనెంబర్, విస్తీర్ణం సర్వేయర్ కి తెలిపి తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు.వానాకాలం వరి సన్న రకాలైన విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు డీలర్ల వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. సొంత విత్తనంద్వారా వరిపంట సాగుచేసే రైతులు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. క్షేత్ర పర్యటన చేసి డిజిటల్ క్రా బుకింగ్ యాప్లో వివరాల నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు.మండల వ్యవసాయ అధికారి దినకర్, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్,వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్,గ్రామ సర్వేయర్ తిమ్మప్ప,ఆనంద్, ఉమేష్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బాధిత విద్యార్థి కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ చేయూత రూ.50వేల విలువచేసే ఫిక్స్ డిపాజిట్ బాండ్లు అందజేత...

**-నారాయణపేట మండలం ఎక్లాస్ పూర్ పాఠశాలలో పాము కాటుకు గురై మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం...**

నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట మండలం ఎక్లాస్ పూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న ఓ విద్యార్థి ఇటీవల పాఠశాల తరగతి గదిలోనే పాము కాటుకు గురై మృతి చెందిన సంఘటన నేపథ్యంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆ కుటుంబానికి శనివారం ఆర్థిక సహాయాన్ని అందజేసింది. వివరాలకోవెళ్తే...గత నెల 6న పాము కాటుకు గురై మృతి చెందిన విద్యార్థి నిరుపేద కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటి అధ్యక్షులు సి. హెచ్.ప్రియాంక జిల్లా రెడ్ క్రాస్ సొసైటీని ఆదేశించారు. ఈ నేపథ్యంలో మృతి చెందిన విద్యార్థి అన్న 5వ తరగతి,తమ్ముడు రెండవ తరగతి చదువుతున్నందున ఆ ఇద్దరు విద్యార్థుల పేరిట రూ.50 వేల ఫిక్స్ డిపాజిట్ ఎస్బిఐ బ్యాంకులో చేసి అందుకు సంబంధించిన రెండు బాండ్లను తల్లి, తండ్రులు పిచ్చి గుంట్ల గురునాథ్ దంపతులకు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేసినందుకు అభినందించారు.అదేవిదంగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మెంబెర్షిప్,జిల్లా బాడీ ఎన్నికలపై ఈ సమావేశంలో రివ్యూ చేయడం జరిగింది. జిల్లా చైర్మన్ కొట్టం సుదర్శన్ రెడ్డి,వైస్ చెర్మన్ సరాఫ్ నాగరాజు,కోశాధికారి డాక్టర్ మదన్మోహన్ రెడ్డి,స్టేట్ ఎంసీ సభ్యులు ఆత్మరం ఎద్కే, ప్యాట్రన్ హరినారాయణ బట్టాడ్,కోర్డినేటర్లు జొన్నల సుభాష్,నందు పటేల్, సభ్యులు శ్రీనివాస్ లాహోటి, యూసుఫ్ తాజ్ తదితరులు పాల్గొన్నారు.



డీకే సారథ్యంలో
చాటింపు
తెలంగాణ దిన పత్రిక
ఆదివారం, ఆగస్టు,23, 2026

# దేశ ఐక్యతకు భంగం..!?

కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీజేపీ అనుసరిస్తున్న పలు విధానాల వలన దేశ ఉత్తర దక్షిణ రాష్ట్రాల మధ్య దూరం రోజురోజుకూ పెరిగిపోతున్నది. ప్రధానంగా వస్తువులపై పన్ను సేకరణ మొత్తాలను ఒకే గొడుగుకిందికి తీసుకొచ్చిన జీఎస్టీ విధానం 101 రాజ్యాంగ సవరణ ద్వారా 2016 సంవత్సరం నుండి అమలులోకి వచ్చినది. ఇప్పటికే ఈ పన్ను సేకరణ మొత్తాలను వివిధ రాష్ట్రాలకు చేస్తున్న పంపిణీలో వ్యత్యాసాలు ఉన్నాయి.. దీంతో దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన అసంతృప్తికి గురి అవుతున్నాయి. మరోవైపు నియోజకవర్గాల డీలిమిటేషన్ పునర్విభజనను 2011 జనాభా ప్రాతిపదికగా చేయడంతో పుండు మీద కారం చల్లినట్టు దేశ ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య అగాథం ఏర్పడ డానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్టు అయింది. రాజ్యాంగంలోని 82 (170) ఆర్టికల్ చట్టం ద్వారా దేశంలో నియోజకవర్గాల డీలిమిటేషన్ ప్రక్రియ మొదటిసారి 1951 జనాభా గణాంకాల ఆధారంగా చేపట్టారు.. 1952లో 489 లోకసభ స్థానాలను ప్రకటించారు. రెండోసారి 1963లో 489 నుండి 522కు పెంచుతూ విభజన జరిగింది. ఇక మూడవ పర్యాయం 1973లో 522 నుండి 545 పార్లమెంటు సభ్యుల స్థానాలుగా పెరిగాయి. అధిక జనాభా కలిగిన రాష్ట్రాలు అధిక ప్రయోజనం పొందనున్నాయని, అలా పొందకుండా నిరోధించడానికి చట్ట సవరణ ద్వారా డీలిమి టేషన్ ప్రక్రియను నిలిపివేశారు.. తిరిగి 1986 ఆర్టికల్ 84 సవరణ ద్వారా నియోజకవర్గాల డీలిమిటేషన్ పునర్విభజన ప్రక్రియను 2026 వరకు వాయిదా వేశారు. కాబట్టి ఈ సంవత్సరం జనాభాను అనుసరించి నియోజకవర్గాల డీలి మిటేషన్ జరగబోతున్నది. ఈ నేపథ్యంలో దేశ ఉత్తర దక్షిణ రాష్ట్రాల మధ్య జనాభా ఉత్పత్తి వృద్ధి రేటులో గణనీయంగా హెచ్చు తగ్గులు చోటు చేసుకున్నాయి. ఈ కారణంగా ఏ క్షణంలోనైనా అసంతృప్తి భగ్గున మండడానికి సిద్ధంగా వుంది. 2026లో వివిధ రాష్ట్రాల జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే అగ్నికి ఆజ్యం పోసినట్టు అవుతుంది. ఈ వెలుగులో ప్రధాన కార్యకారణాలను పరిశీలించాల్సి ఉంది. అందులో ప్రధానమైనది రాష్ట్రాల మధ్య ుఈఖీ (ుగీబిజీశ్రీ టవతీబితిశ్రీతిబిఎ ఖీజీబివ) సంతాన ఉత్పత్తి వృద్ధి నిష్పత్తి క్రమాన్ని అవగతం చేసుకోవాలి. అక్షరాస్యత ఉన్నత చదువులు, కుటుంబ సంక్షేమం అభివృద్ధి తద్వారా సమాజ వృద్ధి పెంపొందడం వలన దక్ష ణాదిలో జనాభా తగ్గిపోయినది. ప్రజలు వస్తు సేవలను వినియోగించుకోవడం ద్వారా అధిక వస్తు సేవల పన్నులు చెల్లిస్తున్నారు. ఇదే కాలంలో అటు ఉత్తర భారత రాష్ట్రాలలో నిర క్షరాస్యత, వెనుకబాటు మూలంగా అధిక జనాభా ఉంది. జనాభా నిష్పత్తి ఆధారంగా జీఎస్టీ సంపద పంపిణీలో అధిక నిధులను దేశ ఉత్తర రాష్ట్రాలు పొందుతున్నవి. జనాభా తక్కువ ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ నిధుల పంపిణీ జరుగుతుంది. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం నిధుల పంపిణీలోనూ, నియోజకవర్గాల పునర్విభజనలోనూ వివక్ష కొనసాగడం తద్వారా రానున్న కాలంలో దక్షిణాది రాష్ట్రాలకు శాపంగా పరిణమించనున్నది. దక్షిణాదికి చెందిన ఆయా రాష్ట్రాలలోని అధికార, విపక్ష పార్టీలన్నీ తాత్కాలిక ప్రయోజనాలను పక్కనపెట్టి ఏకం కావలసిన తరుణం ఆసన్నమైనది. ఉత్తర భారతంలో విస్తరించిన బీజేపీ, దక్షిణాదిలో ఎలాగైనే సరే.. జండా ఎగరవేయాలని తహతహలాడుతున్నది. అందులో భాగంగానే ఎన్నికల సంఘం ద్వారా రాష్ట్రాలలో “సర్” అమలు పరుస్తున్నది. దీని ద్వారా ఎన్నికల సంఘం దేశంలో ముందు ఎప్పుడూ లేనంత తీవ్ర విమర్శలను వివిధ రాజకీయ పార్టీల నుంచి ఎదుర్కొంటున్నది. ప్రస్తుత రాజకీయ వాతావరణంలో దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాల పిల్లి మెడలో గంట ఎవరు కడతారో..? ఎదిరి చూడవలసి ఉన్నది. ఇప్పటికే ఆయా రాష్ట్రాల లోకసభ స్థానాలు మొత్తం 850 వరకు పెరగనున్నాయని తెలుస్తున్నది. అంటే రాష్ట్రాలలో గణనీయంగా లోకసభ స్థానాలు పెరగనున్నాయి. ప్రధానంగా వస్తువులపై పన్ను సేకరణ మొత్తాలను ఒకే గొడుగుకిందికి తీసుకొచ్చిన జీఎస్టీ విధానం 101 రాజ్యాంగ సవరణ ద్వారా 2016 సంవత్సరం నుండి అమలులోకి వచ్చినది. ఇప్పటికే ఈ పన్ను సేకరణ మొత్తాలను వివిధ రాష్ట్రాలకు చేస్తున్న పంపిణీలో వ్యత్యాసాలు ఉన్నాయి.. దీంతో దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన అసంతృప్తికి గురి అవుతున్నాయి. మరోవైపు నియోజకవర్గాల డీలిమిటేషన్ పునర్విభజనను 2011 జనాభా ప్రాతిపదికగా చేయడంతో పుండు మీద కారం చల్లినట్టు దేశ ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య అగాథం ఏర్పడ డానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్టు అయింది. రాజ్యాంగంలోని 82 (170) ఆర్టికల్ చట్టం ద్వారా దేశంలో నియోజకవర్గాల డీలిమిటేషన్ ప్రక్రియ మొదటిసారి 1951 జనాభా గణాంకాల ఆధారంగా చేపట్టారు.. 1952లో 489 లోకసభ స్థానాలను ప్రకటించారు.

విలేకరులు కావలెను
రాజకీయ సంచలనాలకు
ప్రతీకగా నిలిచిన
డీకే సారథ్యంలో
చాటింపు
తెలంగాణ దినపత్రిక
డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.
సంప్రదించండి :
సెల్ : 9603754136 - 7386287837

## ప్రతి ఒక్కరిని గౌరవిద్దాం...
# సంతోషంగా బ్రతుకుదాం...

### -రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక





మంచిర్యాల్ (డీకే చాటింగపు) ఆగస్టు 22: సమాజంలో తోటి వారిని గౌరవించుకుంటూ సంతోషంగా బ్రతకాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక అన్నారు. శనివారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభ కార్యక్రమానికి మంచిర్యాల కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఎ.వీరయ్య, శారదా దేవి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల జిల్లా రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్, మందమర్రి కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇంచార్జ్ జడ్జ్ కె.నిరోష, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూ, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య లతో కలిసి హాజరై గౌరవ వందనం స్వీకరించి మొక్కలు నాటిన అనంతరం 3 మతాల పెద్దల సమక్షంలో కోర్టు భవనాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టు భవనాన్ని ప్రారంభించే కార్యక్రమాన్ని పండుగలా జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పక్కవారిని గౌరవించాలని, సమాజంలో గొడవలకు, కేసుల నమోదుకు మనలోని అహం ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరు ఒక్క క్షణం ప్రశాంతంగా ఆలోచిస్తే ఎలాంటి గొడవలకు అవకాశం ఉండదని తెలిపారు. మన ధర్మాలు, గ్రంధాల ప్రకారం ప్రజలలో శాంతి లేకపోవడమే శాంతి భద్రతల విఘాతానికి ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని తెలిపారు. న్యాయస్థానాలలో కేసులలో వాయిదా కాలాన్ని తగ్గించి త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు.

ప్రజలు చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా అందరితో స్నేహభావంతో మెలగాలని, చైతన్యవం తంగా, శక్తివంతంగా, ఆనందంగా బ్రతకాలని తెలిపారు. సింగరేణి కార్మికుల గురించి మాట్లాడుతూ చీకటిలో భూమి పొరల్లో చెమటోడ్చి కష్టపడి దేశానికి వెలుగులు నింపుతున్నారని, వారి శ్రమ గుర్తించదగిన దని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి పట్టణాలలో కోర్టు భవనాలను ప్రారంభించడం ద్వారా కేసుల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. జిల్లాలో అవసరమైన న్యాయస్థానాలు, న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ప్లీడర్లు, అందుబాటులో ఉన్నారని, కేసుల పరిష్కారంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయస్థానాల అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టిన బి ఆర్ఎస్
## నిజామాబాద్ జిల్లా కు అత్యధిక ఇందిరమ్మ ఇళ్లు

### - రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి ఆగస్టు 22(డీకే చాటింపు): గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టి లక్ష కోట్ల వరకు అవినీతికి పాల్పడ్డారని రెవిన్యూ హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు .ప్రజల సంక్షేమం గాలికి వదిలిన బి ఆర్ఎస్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో గత రెండు రోజులుగా విస్తృతంగా పర్యటిస్తున్న రెవిన్యూ మంత్రి శనివారం ఉదయం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పొజిషన్ సర్టిఫికెట్స్ తాసిల్దార్ ఆర్డీవో సబ్ రిజిస్టర్ కార్యాలయాలు పూర్తి శిథిలావస్థకు చేరుకున్నాయని కొన్ని అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని వాటి స్థానంలో కొత్తగా భవనాలు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకే సిమెంట్ ఇప్పించాలని ఉద్దేశంతో సిమెంట్ బస్తా 230కి ఇస్తున్నా మని, కంపెనీలతో సంప్రదించి లబ్ధి చేకూర్చున్నామని అన్నారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధి సంక్షేమం కొరకు అనేక పథకాలు ప్రారంభించడం జరిగిందని ఇందులో భాగంగానే ఇందిరమ్మ ఇల్లు సన్న బియ్యం ఉచిత కరెంట్ మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం తో పాటు వచ్చే రెండున్నర సంవత్సరాలలో మరిన్ని




పంపిణీ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని మా ప్రభుత్వశీ ప్రత్యేకంగా మంజూరుకు కృషి చేస్తుందని తెలిపారు.

గత పది ఏళ్లలో బిఆర్ఎస్ కార్యకర్తలే సంక్షేమ పథకాలు అన్నిటిని కాజేసి కోట్లు గడిశీచారని మా ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. నిజామాబాద్ జిల్లాకు అత్యధిక ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని అలాగే నిజాంబాద్ నగరంలో రాబోయే 15 రోజుల్లో ఇందిరమ్మ టవర్స్ కు శంకుస్థాపన చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తీపి కబురు అందించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సంక్షేమ పథకాలు అందిస్తామని పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ,నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ , నగర మేయర్ కె చంద్రకళ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హమదాన్ డిసిసి అధ్యక్షుడు నగేష్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ గడుగు గంగాధర్, డిసిసి నిజామాబాద్ నగర అధ్యక్షుడు బొబ్బిలి ఎశీ రామకృష్ణ ,నుడా చైర్మన్ కేశ వేణు, డాక్టర్ కవితా రెడ్డి, హౌసింగ్, రెవిన్యూ, సమాచార శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రీ సర్వే పనులను పకడ్బందీగా,
# వేగవంతంగా పూర్తి చేయాలి



జగిత్యాల,ఆగస్టు22,(డీకే చాటింపు):ధర్మపురి, బీర్ పూర్ మండలాల్లోని గాదెపల్లి, డొంకేశ్వర్, మోతీ నగర్ గ్రామాల్లో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే, ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది, పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు.గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు.జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రస్తుతం ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు.నడికుడగ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు.రైతులు, గ్రామస్థుల అడిగిన సందేహాలకు తగిన సలహాలు, సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లు ,సర్వేయర్ లు , రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్‌లో జండా జాతర



ఆర్మూర్ విలేఖరి ఆగస్టు 22 (డీకే చాటెంపు): ఆర్మూర్ పట్టణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి(జెండా గుడి) ఆలయంలో గత వారం రోజులుగా నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి ప్రతి మాసం శ్రావణ మాసంలో ఇక్కడ నవరాత్రులు పూజలు నిర్వహించి జండా జాతర ను ఆర్మూర్ సర్వ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆర్మూర్ మరియు చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఈ ఆలయానికి విచ్చేసి భక్తిశ్రద్ధలతో గోవింద నామాలు స్మరిస్తూ మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆదివారం నవరాత్రుల చివరి రోజు ఆర్మూర్ పురవీధులలో స్వామివారి జండా ఊరేగించి అనంతరం అంకాపూర్ లో దర్శనార్థం ఉంచుతామని సర్వ సమాజ్ అధ్యక్షుడు సుమన్ మరియు ఆలయ పూజారులు తెలిపారు.

## మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం, హాస్టల్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





కోరుట్ల, ఆగస్టు22,(డీకే చాటింపు) కథలాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను గౌరవ అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్‌శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజనం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు తదితర అంశాలను పరిశీలించారు.అనంతరం మోడల్ స్కూల్ హాస్టల్‌ను తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో నరేందర్, మండల విద్యాధికారి, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక ట్రాక్టర్ సీజ్

నిజామాబాద్ ప్రతినిధి ఆగస్టు 22 (డీకే చాటింపు): మంజీరా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసినట్లు వర్ని ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. సంబంధిత శాఖ అధికారుల అనుమతి పత్రం లేనిదే ఇసుకను తరలించకూడదని ఈ సందర్భంగా తెలిపారు.

## జి జి హెచ్ లో రిమాండ్ ఖైదీ ఆత్మహత్య యత్నం

నిజామాబాద్ వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిన లకావత్ రాజు అని నిందితుడు నిజాంబాద్ లోని జిల్లా జైల్లో అండర్ ట్రయల్ ఖైది గా ఉన్నాడు. నిందితుడిని జిల్లా జైలు నుండి వైద్య పరీక్షలు నిమిత్తం నిజాంబాద్ లోని జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చారు.

## తిమ్మానగర్ లో మద్యం అమ్మితే 50,000 జరిమానా

నిజామాబాద్ ప్రతినిధి ఆగస్టు 22 (డీకే చాటింపు): కామారెడ్డి జిల్లా తిమ్మానగర్ లో గ్రామస్తులంతా ఏకమై మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని తీర్మానం చేశారు పిట్లం మండలం తిమ్మా నగర్ లో గ్రామ సర్పంచ్ ప్రవీణ్ , గ్రామ కమిటీ పెద్దలు ఆధ్వర్యంలో మద్యపాన నిషేధం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు .ఎవరైనా గ్రామంలో మద్యం అమ్మితే వారికి 50 వేల వరకు జరిమానా విధించడం జరుగుతుందని తీర్మానం చేశామని తెలిపారు. విక్రయించిన వారికి కాకుండా మద్యం తాగిన వారికి కూడా 5000 రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని ఈ తీర్మానం గ్రామ పెద్దలు మహిళల సభ్యులు అందరూ కలిసి తీర్మానించినట్లు తెలిపారు.

## ఆర్మూర్ లో ఘనంగా ప్రారంభమైన తీజ్ ఉత్సవాలు

ఆర్మూర్ విలేకరి ఆగష్టు 22 (డి.కె. చాటింపు )ఆర్మూర్ పట్టణం లోని పెర్కిట్ ప్రాంతములో బంజారాలు ఏర్పాటు చేసుకున్న భవానీసేవాలాల్ మహారాజ్ పండుగ విశిష్టతను తెలుపుతూ రానున్న రోజులలో ముందు తరాలకు బంజారాల సంస్కతి సంప్రదాయలను తెలియజేయాలనీ బంజారా సేవ సంగం అధ్యకులు తెలిపారు ఆర్మూర్ చుట్టూ పక్క ప్రాంత బంజారాలు పాల్గొని తీజ్ పండగ ఘనంగా జరుపజకున్నారు



# మెట్రోపై అప్ డేట్...



హైదరాబాద్, : హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ ప్రాజెక్టు కేంద్ర కేబినెట్ అనుమతుల కోసం సిద్ధమవుతుండగా.. రెండు నెలల్లోగా తొలిదశ స్వాధీన ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎఫీఈఅ రుణం నిలిచిపోవడంతో, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ వంటి ప్రత్యామ్నాయ బ్యాంకింగ్ సంస్థల ద్వారా రూ.13,527 కోట్ల రుణ సమీకరణకు హెచ్‌ఎంఆర్ కసరత్తు చేపట్టింది. నిర్ణయించిన గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయడంపై ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. కాగా, కొత్తగా రాష్ట్ర ప్రభుత్వ పలు మార్గాల్లో మెట్రోను ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ అనుమతుల ప్రక్రియ వేగవంతమైంది. రానున్న రెండు నెలల్లో ఈ అంశాన్ని కేంద్ర క్యాబినెట్ ముందుకు తీసుకురానున్నట్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి స్పష్టం చేసింది. అయితే, అప్పటిలోగా మెట్రో తొలిదశ స్వాధీన ప్రక్రియను పూర్తి చేయాలని తేల్చిచెప్పింది. ఢిల్లీలో గత వారం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ ఎండీ సమావేశమయ్యారు. తొలిదశ స్వాధీనంలో జాప్యం, రెండోదశ అనుమతుల్లో ఆలస్యం వల్ల ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను రాష్ట్ర అధికారులు ఈ భేటీలో వివరించారు. తొలిదశతో రెండోదశను ముడిపెట్టవద్దని కోరినప్పటికీ, రెండు దశల అనుసంధానానికి స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు లిఖితపూర్వకంగా తెలిపారు. తొలిదశ స్వాధీన ప్రక్రియ మే నెలాఖరు నాటికే ముగియాల్సి ఉన్నప్పటికీ, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందవలసిన రూ.13,527 కోట్ల రుణ మంజూరు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో జాప్యం జరుగుతోందని అధికారులు తెలిపారు. కేంద్రం నుంచి ఎన్వోసీ రాకపోవడంతో ఈ నిధులు విడుదల కాలేదన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి గతంలో ఢిల్లీ పర్యటనలు, కేంద్ర మంత్రులతో చర్చల అనంతరం తొలిదశ విలువ నిర్ధారణకు, నూతన రుణాల సేకరణకు ఎస్‌బీఐ క్యాప్స్‌ను కన్సల్టెంట్‌గా నియమించాలని నిర్ణయించారు. అయితే, ఆ తర్వాత నెలన్నర రోజులుగా ఎలాంటి పురోగతి లేకపోవడంతో అధికారులు కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. రెండు నెలల్లోగా ఈ ప్రక్రియ పూర్తి కావాలంటే నూతన రుణ సమీకరణ కీలకం కానుంది. ఎఫీఈఅ తప్పుకున్నట్లు కేంద్రం సంకేతాలు ఇవ్వడంతో జైకా తరహాలోనే 3.5 శాతం వడ్డీ రేటుకు కొత్తగా ౹ఃఎ, ఎఅఎఅఎ వంటి ప్రముఖ బ్యాంకింగ్ సంస్థల ద్వారా రుణం సమకూర్చుకునే మార్గాలపై హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ కసరత్తు ప్రారంభించింది. రుణమిచ్చే సంస్థల ఎంపిక కోసం ప్రత్యేకంగా ఏజెన్సీని నియమించే ఆలోచనలో ఉంది. గతంలో ఎఫీఈఅతో ఒప్పందానికి ఆరు నెలలకు పైగా సమయం పట్టగా.. ఇప్పుడు కేవలం రెండు నెలల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేయడం క్లిష్టతరమని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇదే అంశంపై హైదరాబాద్‌లో మంగళవారం జరగాల్సిన కీలక బోర్డు సమావేశం వివిధ కారణాలతో వాయిదా పడింది. కాగా, ప్రస్తుతం ఎల్బీనగర్- మియాపూర్, నాగోల్- రాయదుర్గం, ఎంజీబీఎస్- పరేడ్ గ్రౌండ్స్ మధ్య మూడు మార్గాల్లో మెట్రో పరుగులు పెడుతుండగా.. కొత్తగా ఎంజీబీఎస్- చంద్రాయన్ గుట్ట, శంషాబాద్, ఎల్బీనగర్- హయత్ నగర్, సికింద్రాబాద్-మేడ్చల్ వరకు మెట్రో ప్రతిపాదనలు ఉన్నాయి.

# పారదర్శకమైన పోలీస్ సేవలు అందించాలి

**-నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్... -కష్టపడి బాగా పని చేయాలి... -ప్రతి ఒక్కరు సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలి... -ప్రతి గ్రామంలో 4 సీసీ కెమెరాలు తప్పనిసరి... -రూరల్ పిఎస్ పరిధిలో పనిచేసే వారితో మాట్లాడిన ఎస్పీ... -అనారోగ్యం దృష్ట్యా ఒకరిని మహబూబ్ నగర్ పిఎస్ కు పంపించేందుకు గ్రీన్ సిగ్నల్... -వార్షిక తనిఖీలో భాగంగా నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ...**





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శనివారం సమగ్రంగా తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఈ తనిఖీ చేపట్టారు. ముందుగా పోలీస్ సిబ్బంది పరేడ్‌ను నిర్వహించి వారి టర్న్‌అవుట్‌ను ఎస్పీ పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో పరిశుభ్రతను పాటించాలని, ప్రహరీ చుట్టూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చే ప్రతి వ్యక్తికి రిసెప్షన్ వద్ద తగిన విధంగా స్పందించి, ఫిర్యాదులను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదుచేయడం తో పాటు ఫిర్యాదు దారులకు రసీదు అందించాలని ఆదేశించారు. స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ, మాల్ఖానా, ఆయుధాగారం, వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది టర్న్‌అవుట్,
క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి విధి నిర్వహణ, పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల పని తీరును పరిశీలించి, సీసీటీవీ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తూ నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

**ప్రతి గ్రామంలో 4 సీసీ కెమెరాలు తప్పనిసరి**

రానున్న పండుగలను దృష్టిలో ఉంచుకుని, నేరాల నియంత్రణ కొరకు విపిఓ'ఎస్ ప్రతి గ్రామంలో పర్యటిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజ లకు అవగాహన కల్పించి కనీసం 4 కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని, ముఖ్యంగా డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు, సోషల్ మీడియా మానిటరింగ్ వంటి అంశాల్లో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.
పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించడంతో పాటు నేరస్తుల కంటే ఒక అడుగు ముందుండేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించా రు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ వినీత్ మొక్కలు నాటారు.
అనారోగ్యం దృష్ట్యా: రూరల్ పిఎస్ పరిధిలో పనిచేసే వారితో ఎస్పీ వారి కుటుంబ వివరా లనుతెలుసుకోగా ఆసమయంలో అనారోగ్యంతో విధులు నిర్వహి స్తున్న ఒకరిని మహబూబ్ నగర్ పిఎస్ కు పంపించేందుకు ఎస్పీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో డిసిఆర్ బి డీఎస్పీ మహేష్, సీఐ శివశంకర్, ఎస్ఐ సతీష్ రెడ్డి, ఎస్బి ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, సిసిఎస్ ఎస్ఐ విజయ్ భాస్కర్, ఎస్ఐ-2మన్యం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిటీలో మరో 2 ఫ్లైఓవర్లు!



హైదరాబాద్, : హైదరాబాద్ నగరవాసులకు ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి విముక్తి కల్పించేందుకు జీహెచ్‌ఎంసీ కీలక ప్రాజెక్టులను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ముసారాంబాగ్ బ్రిడ్జి, సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణాలు తుది దశకు చేరుకోగా.. వచ్చే నెలలోనే ఇవి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. వీటితో పాటు నెక్లెస్ రోడ్-బేగంపేట్ ఆర్వోబీ, రసూల్‌పురా ఫ్లైఓవర్ వంటి కొత్త ప్రాజెక్టులకు కూడా రంగం సిద్ధమైంది. రూ.600 కోట్లకు పైగా అంచనా వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ కీలక ప్రాజెక్టులు పూర్తయితే నగరంలో రద్దీ ప్రాంతాల ప్రయాణం మరింత సులభం కానుంది. హైదరాబాద్ నగరంలో నగరంలోని వాహనదారులకు తీపి కబురు. ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన కీలక ప్రాజెక్టులు తుది దశకు చేరుకున్నాయి. ఇప్పటికే నగరంలోని చాలా ప్రాంతాల్లో అండర్‌పాసులు, ఫ్లైఓవర్లు, కొత్త స్కైవాక్‌లు అందుబాటులోకి రాగా.. రద్దీ ప్రాంతాల్లో రాకపోకలను సులువు చేసేలా నిర్మిస్తున్న రెండు ప్రధాన ప్రాజెక్టులు వచ్చే నెలలోనే అందుబాటులోకి రానున్నాయి. మరో రెండు కొత్త ప్రాజెక్టులు సైతం త్వరలోనే పట్టాలెక్కనున్నాయి. ఇప్పటికే మూసారాంబాగ్ బ్రిడ్జి, సైదాబాద్ నుంచి సంతోష్‌నగర్ వైపు నిర్మించిన స్టీల్ బ్రిడ్జి పనులు చివరి దశకు చేరుకోగా, జీహెచ్‌ఎంసీ వీటిని ఆగస్టులోనే ప్రారంభించేందుకు వేగంగా కసరత్తు చేస్తోంది. కేవలం రూ.52 కోట్ల వ్యయంతో 6 లేన్లతో 220 మీటర్ల పొడవు, 20 మీటర్ల వెడల్పుతో అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్న ముసారాంబాగ్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే.. అంబర్‌పేట్ ? మలక్‌పేట్ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తొలగిపోనున్నాయి. అలాగే, చంచల్‌గూడ ప్రింటింగ్ ప్రెస్ నుంచి సంతోష్‌నగర్ వరకు రూ.620 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న భారీ స్టీల్ బ్రిడ్జి కోసం పాతబస్తీ ప్రజలు ఆరేండ్లుగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ బ్రిడ్జికి సంబంధించి ర్యాంపులు, సైడ్ వాల్స్, విద్యుద్దీకరణ వంటి ఫినిషింగ్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. 3.32 కిలోమీటర్ల పొడవు, 85 పిల్లర్లతో రూపుదిద్దుకున్న ఈ స్టీల్ బ్రిడ్జి పూర్తయితే.. సైదాబాద్, సంతోష్‌నగర్, చంచల్‌గూడ, ఐఎస్ సదన్, చంపాపేట్ ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు పూర్తిగా తీరనున్నాయి. నగరంలో వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని జీహెచ్‌ఎంసీ కొత్తగా మరో రెండు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. రూ.152 కోట్ల వ్యయంతో నెక్లెస్ రోడ్ సంజీవయ్య పార్కు నుంచి బేగంపేట్ వరకు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ప్రతిపాదించగా.. దీనికి జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ ఆర్వోబీ అందుబాటులోకి వస్తే ట్యాంక్ బండ్ మీదుగా బేగంపేట్ వైపు వెళ్లేవారి ప్రయాణం మరింత సులభం కానుంది. అంతేకాకుండా రసూల్‌పురాలో రూ.48.14 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు లేన్ల బయో డైవర్షనల్ ఫ్లైఓవర్‌ను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ కూడా ఇప్పటికే పూర్తయిందని, త్వరలోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే నిర్మించిన ముసారాంబాగ్ ఫ్లైఓవర్‌తో పాటు సైదాబాద్ స్టీల్ బ్రిడ్జిలతో పాటు కొత్త ఫ్లైఓవర్, ఆర్వోబీలు అందుటాటులోకి వస్తే వాహనదారుల ట్రాఫిక్ చిక్కులు తీరిపోనున్నాయి.

# జెన్ జీ జపంలో గులాబీ!




హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేస్తోంది. ఇప్పటిదాకా గ్రామీణ ఓటర్లు, రైతాంగ సమస్యలు, ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోళ్ల చుట్టూనే తమ రాజకీయ వ్యూహాలను తిప్పిన ఃఖీూ, ఇప్పుడు రూట్ మార్చింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో యువత, నిరుద్యోగులే లక్ష్యంగా ఒక పక్కా పొలిటికల్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తోంది. తాజాగా హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో నిర్వహించిన 'యువ సంగ్రామ సదస్సు' బీఆర్‌ఎస్ రాబోయే రాజకీయ కార్యాచరణకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది. ఊహించని స్థాయిలో తరలివచ్చిన యువత, ఉద్యోగ నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్ అమలుపై వ్యక్తం చేసిన నిరసన ప్రభుత్వంపై ఎంతటి అసంతృప్తి ఉందో స్పష్టం చేసింది. ఈ జనాగ్రహాన్ని క్యాచ్ చేస్తూ, నిరుద్యోగ సమస్యననే రాబోయే రోజుల్లో తమ ప్రధాన రాజకీయ అస్త్రంగా మార్చుకోవాలని బీఆర్‌ఎస్ డిసైడ్ అయింది. ఈ వ్యూహంలో అత్యంత ఆసక్తికరమైన అంశం? జాతీయ, అంతర్జాతీయ పరిణామాలను స్థానిక రాజకీయాలకు కేటీఆర్ జోడించిన తీరు! ఇటీవల నేపాల్‌లో యువత చేపట్టిన 'జెన్ జీ మూవ్‌మెంట్' సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. సరిగ్గా ఇదే పాయింట్‌ను కేటీఆర్ తన డిజిటల్ వ్యూహంలో భాగం చేసుకున్నారు. పది నెలల క్రితం తాను చేసిన ఒక ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ "ప్రభుత్వాలు జెన్ జీ, యువత ఆకాంక్షలను నిర్లక్ష్యం చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయో ప్రపంచ పరిణామాలే నిదర్శనం" అని పేర్కొన్నారు. నిరుద్యోగ తిరుగుబాటును తాను ముందే ఊహించాననే చర్చకు ఇది గట్టి పునాది వేసింది. బీఆర్‌ఎస్ కొత్త స్ట్రాటజీ వెనుక కొన్ని ముఖ్యమైన అంశాలున్నాయి. కేవలం పల్లెలు, రైతులకే పరిమితం కాకుండా పట్టణాల్లోని గ్రాడ్యుయేట్లు, విద్యార్థులు, ఉద్యోగార్థులను తమ వైపు తిప్పుకునే స్కెచ్ ఉంది. గ్రూప్ ఎగ్జామ్స్ రద్దు, నోటిఫికేషన్ల లీకేజీలు, నియామకాల జాప్యం వంటి అంశాలపై నిరుద్యోగుల్లో ఉన్న ఆక్రోశానికి నాయకత్వం వహించడం ద్వారా వాళ్లకు తాము అండగా ఉన్నామనే భరోసా కల్పిస్తున్నారు. సోషల్ మీడియాలో నిమిషాల్లో ట్రెండ్స్ మార్చే తాజా తరం మద్దతు కూడగట్టడం ద్వారా క్షేత్రస్థాయిలో పెను మార్పులు తీసుకురావాలనేది దీని వెనుక ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ప్రతి జిల్లా కేంద్రంలో నిరుద్యోగ నిరసనలు, యువజన సదస్సులు నిర్వహించేందుకు బీఆర్‌ఎస్ బ్లూప్రింట్ సిద్ధం చేస్తోంది. విమర్శించడమే కాకుండా, తాము మళ్లీ వస్తే యువత సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపుతామో నమ్మించడమే బీఆర్‌ఎస్ ముందున్న అసలైన సవాలు. మరి కేటీఆర్ ప్రయోగించిన ఈ జెన్ జీ కార్డ్ ఏ స్థాయిలో వర్కవుట్ అవుతుందో, గులాబీ దళానికి పూర్వవైభవం తెచ్చిపెడుతుందో లేదో వేచి చూడాల్సిందే!

# ఉప్పొంగిన కాగ్నానది

వికారాబాద్ : ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు తాండూరు ప్రాంత ప్రజలకు ఊరటనిచ్చాయి. ఎండిపోయి వెలవెలబోయిన కాగ్నానది ఇప్పుడు ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఈ నీటి ప్రవాహం రైతుల్లో కొత్త ఆశలను నింపగా... తాండూరు పట్టణ ప్రజల తాగునీటి సమస్యకు తాత్కాలిక ఉపశమనాన్ని అందించింది. మరోవైపు అక్రమ ఇసుక రవాణాకు కూడా తాత్కాలికంగా బ్రేక్ పడింది. .ఎగువ ప్రాంతాల్లో కురిసిన కుండపోత వర్షాలతో కాగ్నానది పరవళ్లు తొక్కుతోంది. కొద్ది రోజుల క్రితం వరకు ఇసుక మేటలతో కనిపించిన నది... ఇప్పుడు జలకళను సంతరించుకుంది. నదిలోకి భారీగా నీరు చేరడంతో పరివాహక ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు పెరిగి బోర్లు, బావుల్లో నీటి మట్టం మెరుగుపడుతుందని, రాబోయే సాగు సీజన్‌కు ఈ నీరు ఎంతో ఉపయోగపడుతుందని అన్నదాతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక తాండూరు పట్టణ ప్రజలకు కూడా ఈ ప్రవాహం ఊరటనిచ్చింది. తాగునీటి వనరులకు నీరు చేరడంతో కొంతకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యకు తాత్కాలిక ఉపశమనం లభించనుంది. మరోవైపు కాగ్నానదిలో నీటి ఉద్ధృతి పెరగడంతో అక్రమ ఇసుక తవ్వకాలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రతిరోజూ ఇసుక కోసం నదిలోకి వచ్చే ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు నీటి ప్రవాహం కారణంగా వెనుదిరిగాయి. దీంతో ఇసుక మాఫియా కార్యకలాపాలకు తాత్కాలికంగా చెక్ పడినట్లైంది. స్థానికులు మాత్రం ఇదే తరహాలో వర్షాలు కొనసాగి కాగ్నానది ఎప్పటికప్పుడు నీటితో కళకళలాడాలని, చెరువులు, కుంటలు నిండిపోవాలని, రైతులకు పుష్కలంగా సాగునీరు అందాలని కోరుకుంటున్నారుప్రకృతి వరంగా వచ్చిన ఈ నీరు రైతుల్లో కొత్త ఆశలను చిగురింపజేయడమే కాకుండా... తాండూరు ప్రజలకు తాగునీటి ఊరటను అందించింది. అదే సమయంలో అక్రమ ఇసుక రవాణాపై కూడా తాత్కాలికంగా అడ్డుకట్ట వేసింది. కాగ్నానదిలో ప్రవాహం మరికొన్ని రోజులు కొనసాగుతుందా లేదా అన్నది రానున్న వర్షాలపై ఆధారపడి ఉంది.

# కెనడా కీలక నిర్ణయం..
# అమెరికాతో వాణిజ్య చర్చలు బంద్



**వాషింగ్టన్,ఆగస్టు 22:**అమెరికా-కెనడా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు మరింత ముదిరాయి. అమెరికాతో వాణిజ్య చర్చలను కెనడా ప్రధాని మార్క్ కార్నీ నిలిపివేశారు. చివరి దశ చర్చల్లో అమెరికా ప్రతిపాదించిన కొత్త షరతులు అన్యాయంగా, ఆర్థికంగా నష్టదాయకంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు కెనడా నుంచి వచ్చే సుమారు 2,000 కోట్ల డాలర్ల విలువైన ఉత్పత్తులపై 50 శాతం టారిఫ్ విధించేందుకు అమెరికా సిద్ధమైంది. అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్ మాట్లాడుతూ.. కెనడాకు ఇతర ప్రధాన ఎగుమతి దేశాల కంటే మెరుగైన వాణిజ్య సదుపాయాలు కల్పించేందుకు అమెరికా ముందుకొచ్చిందన్నారు. అయితే కెనడా చివరి నిమిషంలో కొత్త డిమాండ్లు చేయడంతో పాటు గతంలో ఇచ్చిన కొన్ని హామీల నుంచి వెనక్కి తగ్గిందని ఆరోపించారు. కెనడా ప్రధాని కార్నీ మాత్రం అమెరికా చివరి నిమిషంలో మార్చిన నిబంధనలు న్యాయబద్ధంగా లేవని అన్నారు. వాటితో ఆర్థికంగా నష్టమేనని పేర్కొన్నారు. కెనడా కార్మికులు, వ్యాపారాలకు అదనపు మద్దతు ప్రకటించనున్నట్లు తెలిపారు. అమెరికా విధించనున్న 50 శాతం టారిఫ్‌లు కెనడా నుంచి అమెరికాకు ఏటా వెళ్లే మొత్తం ఎగుమతుల్లో దాదాపు 5 శాతాన్ని ప్రభావితం చేయనున్నాయి. హాకీ స్టిక్స్ నుంచి వైద్య పరికరాల వరకు పలు ఉత్పత్తులపై ఈ ప్రభావం పడనుంది. చర్చలు కొనసాగేందుకు ట్రంప్ టారిఫ్ గడువును మూడు రోజులు పొడిగించినా ఒప్పందం కుదరలేదు. గత ఏడాది అమెరికా-కెనడా మధ్య వస్తువులు, సేవల వాణిజ్యం 880 బిలియన్ డాలర్లకు చేరింది. కెనడా ఎగుమతుల్లో దాదాపు 72 శాతం అమెరికాకే వెళ్తున్నాయి.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ అంశంపై జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్

**-తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అత్యవసర ఆదేశాలు**

**- రైతుల తరఫున ఢిల్లీ వరకు పోరాటం చేసిన షాద్ నగర్ బీజేపీ నేతల చొరవ ఫలితం**

రంగారెడ్డి : కొత్తూర్ మండలం సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత జీహెచ్‌ఎంసీ ఘన వ్యర్థాల నిర్వహణ (౹చిఓ) కేంద్రం ఏర్పాటుపై జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ (ఔఊఅ) స్పందించింది. సిద్ధాపూర్ గ్రామానికి చెందిన పట్నం సురేష్ సమర్పించిన ఫిర్యాదును పరిశీలించిన కమిషన్, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూకు అధికారిక లేఖ పంపింది. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం, ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ వల్ల షెడ్యూల్డ్ కులాల కుటుంబాలు, చిన్న రైతుల భూములు, జీవనోపాధి, ఆరోగ్యం, రాజ్యాంగ హక్కులు దెబ్బతినే అవకాశం ఉందని కమిషన్ పేర్కొంది. ఈ అంశం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 పరిధిలోకి వస్తుందని స్పష్టం చేసింది. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్‌చందర్ సంతకంతో జారీ చేసిన లేఖలో, సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే విచారణ అనంతరం తీసుకున్న చర్యలు, సంబంధిత ఆధారాలతో కూడిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఏటీఆర్)ను 15 రోజుల్లోగా కమిషన్‌కు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. బీజేపీ నేతల చొరవతో ఢిల్లీ వరకు రైతుల పోరాటం సిద్ధాపూర్ రైతుల సమస్యను జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో బీజేపీ షాద్‌నగర్ సీనియర్ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య కీలక పాత్ర పోషించారు. రైతులకు అండగా నిలిచి, వారిని ఢిల్లీకి తీసుకెళ్లి జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను కలిసి సమస్యను వివరించేలా సహకరించారు. వారి చొరవ, సమన్వయం ఫలితంగానే కమిషన్ వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక కోరడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ లేఖ ప్రతులను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రధాన కార్యదర్శి, జీహెచ్‌ఎంసీ కమిషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శికి కూడా పంపినట్లు లేఖలో పేర్కొన్నారు.

# అవినీతి ఆరోపణల నేపథ్యంలో.. ఐఏఎస్ అధికారి అదృశ్యం

బెంగళూరు: అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఒక ఐఏఎస్ అధికారి అదృశ్యమయ్యారు. చివరిసారిగా విమానాశ్రయంలో ఆయన ఆచూకీ లభించినట్లు సమాచారం. అయితే ఆ అధికారి కుటుంబ సభ్యులు లేదా ఇతరుల నుంచి దీనిపై ఫిర్యాదు అందలేదని ప్రభుత్వం పేర్కొంది. కర్ణాటకకు చెందిన ఐఏఎస్ అధికారి జ్ఞానేంద్ర కుమార్ గంగ్వార్ అదృశ్యమయ్యారు. ఆగస్ట్ 20 నుంచి ఆయన ఎవరికీ అందుబాటులో లేరు. ఆ ఐఏఎస్ అధికారి చివరిసారిగా కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద కనిపించారని, విమానంలో ఢిల్లీకి వెళ్లినట్లు తెలుస్తున్నదని హోం మంత్రి ప్రియాంక్ ఖర్గే శనివారం తెలిపారు. అయితే జ్ఞానేంద్ర కుమార్ మిస్సింగ్‌పై ఆయన కుటుంబ సభ్యులు లేదా మరెవరి నుంచి ఎలాంటి అధికారిక ఫిర్యాదు అందలేదని చెప్పారు. ఆయన మిస్సింగ్‌పై దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాతో అన్నారు. కాగా, 2016 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి జ్ఞానేంద్ర కుమార్ గంగ్వార్ ప్రస్తుతం పరిశ్రమలు, వాణిజ్య శాఖలో ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలో కర్ణాటక పబ్లిక్ సర్వీస్ కమిషన్ (కేపీఎస్సీ)లో పరీక్షల నియంత్రణాధికారిగా ఆయన పనిచేశారు. అవినీతి ఆరోపణలపై ఈ ఏడాది మార్చిలో ఆ పదవి నుంచి ఆయనను తప్పించారు.

# కీ రోల్ లో తమ్మినేని వాణి

**శ్రీకాకుళం** : మాజీ స్పీకర్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాం కుటుంబం చుట్టూ ప్రస్తుతం చట్టపరమైన ఉచ్చు బిగుస్తోంది. శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బతికున్న వ్యక్తిని చనిపోయినట్లు చూపి, నకిలీ డెత్ సర్టిఫికెట్లు, ఫోర్జరీ వారసత్వ పత్రాలు సృష్టించి రూ.4 కోట్ల విలువైన భూమిని కొట్టేసేందుకు కుట్ర పన్నిన కేసులో తమ్మినేని కుటుంబం ఇరుక్కుపోయింది. ఈ కేసులో హైకోర్టు నుంచి తమ్మినేని సీతారాం, ఆయన భార్య తమ్మినేని వాణిలకు తాత్కాలిక ముందస్తు బెయిల్ లభించినప్పటికీ, కుమారుడు చిరంజీవి నాగ్‌కు మాత్రం బెయిల్ నిరాకరించడంతో సీతారాం తీవ్ర ఇరకాటంలో పడ్డారు. దీనికి తోడు, అమదాలవలస పరిధిలోని ఖాఖీ కాలేజీ వెనుక ఉన్న దళిత కుటుంబం భూమిని ఆక్రమించారంటూ వాణిపై తాజాగా మరొక ఫిర్యాదు పోలీసులకు అందిందిఆముదాలవలస నియోజకవర్గ పరిధిలో తమ్మినేని సీతారాం కేవలం పేరుకే ప్రజాప్రతినిధిగా, స్పీకర్‌గా ఉండేవారని, అసలు డాన్ పాత్ర పోషించింది మాత్రం ఆయన భార్య తమ్మినేని వాణినే అనే టాక్ బలంగా ఉంది. సీతారాం సంపాదించిన రాజకీయ పదవులు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని వెనుకుండి సెటిల్మెంట్లు, భూ లావాదేవీలు, రాకెట్లు నడిపించడంలో ఆమె ప్రధాన సూత్రధారిగా వ్యవహరించారని ఆరోపణలు వస్తున్నాయి. కొడుకు చిరంజీవి నాగ్ కూడా పూర్తిగా తల్లి ఆదేశాల మేరకే పనిచేస్తూ ఈ అక్రమ రిజిస్ట్రేషన్లు, ఆక్రమణల్లో పాత్రదారులుగా మారారనే వ్యాఖ్యలు వినబడుతున్నాయి. వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్న సమయంలో ఆముదాలవలసలో జరిగిన పలు అక్రమాలు, దందాలు, భూ ఆక్రమణల వెనుక వాణి ముద్రలు ఉన్నాయనే అంశం ఇప్పుడు ఒక్కొక్కటిగా



బయటకు వస్తున్నాయి. ఏకంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను తన గుప్పిట్లో ఉంచుకుని నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు చేయించుకునే స్థాయికి ఈ దందాలు సాగాయని స్థానిక బాధితులు ఆరోపిస్తున్నారు. ఒక ప్రైవేట్ డిగ్రీ కాలేజీ లెక్చరర్లను సాక్షులుగా పెట్టి, నకిలీ వారసులను సృష్టించి కోట్లాది రూపాయల ఆస్తులను తమ ఖాతాలో వేసుకున్నారనే నిజాలు దర్యాప్తులో వెలుగుచూడటం స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. సీతారాం స్పీకర్ హోదాలో ఉండటంతో బాధితులు ఎవరూ బయటకు వచ్చి మాట్లాడటానికి ధైర్యం చేయలేకపోయేవారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం మారడం, పోలీసు దర్యాప్తు పారదర్శకంగా సాగుతుండటంతో వాణి సృష్టించిన అక్రమాల చిట్టా అంతా బయటపడుతోంది. ప్రజాప్రతినిధిగా ఉన్న భర్త పవర్‌ను దుర్వినియోగం చేస్తూ ఆముదాలవలసను ఏలిన ఈ షాడో లీడర్ నిజస్వరూపం బయటపడటంతో, తమ్మినేని కుటుంబానికి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది.

# మారని ఆ 15 మంది.. మూసధోరణిలోనే తమ్ముళ్లు

**విజయవాడ,** : తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి రాజకీయ వ్యూహాలు ఎల్లప్పుడూ అత్యంత పదునుగా ఉంటాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలోనే ఎమ్మెల్యేల పనితీరు, అవినీతి ఆరోపణలు, నియోజకవర్గాల్లో అసమ్మతి గ్రూపులు వంటి వ్యవహారాల్లో పడి ప్రజలకు దూరమవుతున్న దాదాపు 40 మంది ఎమ్మెల్యేలకు ఆయన గట్టి హెచ్చరికలే జారీ చేశారు. బాబు హెచ్చరికలతో ఆ 40 మందిలో దాదాపు 25 మందికి పైగా వెంటనే అలర్ట్ అయి, తమ తీరు మార్చుకుని దారికి వచ్చారు. అయితే, మిగిలిన ఆ 15 మంది మాత్రం ఇంకా పాత ధోరణినే కొనసాగిస్తూ నాయకత్వానికి మింగుడుపడని సవాలుగా మారారు. కానీ, ఈ 'బ్లాక్ లిస్ట్'లో ఉన్న మిగిలిన 15 మంది ఎమ్మెల్యేల విషయంలో చంద్రబాబు అనుసరిస్తున్న నూతన వ్యూహం ఇప్పుడు ఏపీ రాజకీయంలో ఆసక్తికరంగా మారింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తున్నారని నేరుగా సస్పెండ్ చేస్తే.. సామాజిక వర్గాల కార్డులు లేదా సానుభూతి రాజకీయాలు తెరపైకి వస్తాయి. పైగా నియోజకవర్గాల్లో అనవసరంగా రచ్చ జరుగుతుంది. సరిగ్గా ఈ సమయంలో కాగల కార్యాన్ని గాంధర్వులే తీర్చినట్లు .. టీడీపీ వదిలించుకోవాలని భావిస్తున్న ఆ అసంతృప్త నేతలను ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్‌సీపీ మెల్లగా తమవైపు ఆకర్షించేలా పరిణామాలు జరిగిపోతున్నాయి. ఇక్కడే ఒక పెద్ద పొలిటికల్ సస్పెన్స్ దాగి ఉంది. అసలు ఆ ఎమ్మెల్యేలను వైసీపీనే ఆకర్షిస్తోందా? లేక అధిష్ఠానమే తెలివిగా, వ్యూహాత్మకంగా వారిని ఆ వైపునకు తోలేస్తోందా? అనేది సాధారణ రాజకీయ పరిశీలకులకు కూడా అర్థం కానంత నిశ్శబ్దంగా జరుగుతోంది. నియోజకవర్గాల్లో వారికి ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని ప్రోత్సహించడం, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రాధాన్యత



తగ్గించడం, వినతులు పట్టించుకోకపోవడం ద్వారా.. మీకు ఇక్కడ భవిష్యత్తు లేదు అనే స్పష్టమైన సంకేతాన్ని పార్టీ పంపుతోంది. దీంతో దిక్కుతోచని ఆ నేతలు సహజంగానే తమ రాజకీయ ఉనికి కోసం వైసీపీ లేదా ఇతర మార్గాల వైపు చూసే పరిస్థితి ఏర్పడుతోంది. ఒకవేళ ఈ ఎమ్మెల్యేలు స్వయంగా టీడీపీని వీడి వైసీపీ కండువా కప్పుకుంటే, అది చంద్రబాబుకు రెండు రకాలుగా లాభిస్తుంది. మొదటిది.. నియోజకవర్గాల్లో పనిచేయని, ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతల భారం పార్టీపై నుంచి దానంతటదే తొలగిపోతుంది. రెండోది.. రాబోయే ఎన్నికల్లో కొత్త రక్తానికి, కష్టపడే క్యాడర్‌కు టికెట్లు కేటాయించడానికి అధిష్ఠానానికి సంపూర్ణ క్లియరెన్స్ దక్కుతుంది. అనవసర వివాదాలకు తావివ్వకుండా, నేరుగా పోటు పొడవకుండా.. వదిలించుకోవాలనుకున్న వారిని స్వయంగా బయటకు వెళ్లేలా పరిస్థితులు కల్పించడమే చంద్రబాబు మార్క్ రివర్స్ సైకాలజీ అని పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ విశ్లేషిస్తున్నారు. పార్టీ క్రమశిక్షణను కాపాడుకుంటూనే, వ్యర్థాలను బయటకు నెట్టేసే ఈ నిశ్శబ్ద వ్యూహం చాలా మందికి ఇంకా అర్థం కావడం లేదు.

# వ్యూహం మార్చుకుంటున్న వైసీపీ ఐ ప్యాక్ స్థానంలో కపిల్ సాహు

**విజయవాడ,** : 2029 అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్న విపక్ష వైసీపీ 'సరికొత్త వ్యూహం'తో ముందుకు వస్తుందా? అన్న చర్చ జరుగుతోంది. కూటమిలోని మూడు పార్టీలు మళ్లీ కలిసికట్టుగా పోటీ అంటుండటంతో తమ గెలుపునకు సరైన వ్యూహం అవసరమని వైసీపీ గుర్తించిందని చెబుతున్నారు. దీంతో కొత్త రాజకీయ ఎత్తుగడతో ప్రజల ముందుకు రావాలనే ఆలోచనకు ఆ పార్టీ అధిష్టానం వచ్చిందని చెబుతున్నారు. ప్రధానంగా పార్టీకి ఇప్పటివరకు రాజకీయ వ్యూహాలు అందిస్తున్న 'ఐ-ప్యాక్'ను వదిలించుకోవాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐ ప్యాక్ స్థానంలో తమిళనాడులోని టీవీకే పార్టీకి వ్యూహకర్తగా పనిచేసిన కపిల్ సాహును వ్యూహకర్తగా నియమించుకోవాలని వైసీపీ భావిస్తోందని చెబుతున్నారు. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు వైసీపీ సన్నాహాలు మొదలుపెట్టినట్లేనని అంటున్నారు రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి ఎదుర్కొన్న వైసీపీ మూడేళ్ల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలని టార్గెట్ పెట్టుకుంది. ఇందుకోసం అనేక వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ఇందులో ప్రధానమైనది పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాదయాత్ర ఒకటి అయితే, రెండోది పార్టీకి సరైన ఎన్నికల వ్యూహాలు అందించే బృందంగా భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సలహాలు, సూచనలతో రికార్డు విజయాన్ని సొంతం చేసుకున్న వైసీపీ.. గత ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ బృందంలోని రిషిరాజ్ సింగ్ వ్యూహాలతో బోల్తా కొట్టింది. అయితే ఈ సారి తమిళనాడులో టీవీకే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన కపిల్ సాహు వైపు చూస్తోందని కొద్దిరోజులుగా విస్తృత ప్రచారం జరుగుతోంది. ప్రశాంత్ కిషోర్ బృందానికే చెందిన కపిల్ సాహు ప్రస్తుతం సొంతంగా పనిచేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా డిజిటల్ ప్రచారంలో కపిల్ సాహుకు మంచి గుర్తింపు ఉందని చెబుతున్నారు. తమిళనాడులో



టీవీకే పార్టీకి రాజకీయ వ్యూహాలు అందించిన కపిల్ సాహు సైలెంట్ గా టార్గెట్ ను కొట్టడమే హాట్ టాపిక్ అవుతోంది. ఎన్నికలకు ముందు ఎటువంటి అంచనాలు లేని టీవీకేని ఏకంగా ప్రభుత్వంలోకి తీసుకురావడానికి కపిల్ సాహు వ్యూహాలు బాగా పనికొచ్చాయని చెబుతున్నారు. రెండు బలమైన ప్రాంతీయ పార్టీలను మట్టి కరిపించి టీవీకేను ఓటర్లకు చేరువ చేయడంలో కపిల్ సాహు సక్సెస్ అయ్యారని అంటున్నారు. ఇదే అంశం వైసీపీని ఆకర్షిస్తోందని అంటున్నారు. కూటమి పార్టీలు కలిసి వుంటే ఓట్లు చీలడం కష్టమనే అభిప్రాయంతో ఉన్న వైసీపీ.. కూటమికి విరుగుడుగా వ్యూహాలు రచించే సరైన స్ట్రాటజిస్టు కోసం అన్వేషిస్తున్న క్రమంలో కపిల్ సాహు పేరు తెరపైకి వచ్చిందని అంటున్నారు. దీంతో ఆయనతో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయని చెబుతున్నారు. కపిల్ సాహుతో ఒప్పందం కుదిరితే రిషిరాజ్ సింగ్ కు చెందిన ఐ-ప్యాక్ స్థానంలో కపిల్ సాహు సెల్ఫ్-ఎంప్లాయిడ్ బృందం తెరపైకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు. కాగా, వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్నికల వ్యూహకర్తలపైనే ఆధారపడాలా? అన్న ప్రశ్న పార్టీలో విస్తృతంగా వినిపిస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీకి మరమ్మతులు చేయకుండా ఏం చేసినా ఉపయోగం లేదనే వాదన బలంగానే వ్యక్తమవుతోందని చెబుతున్నారు.

# ప్రత్యక్ష ఎన్నికల దిశగా అడుగులు



**విజయవాడ,** : ఆంధ్రప్రదేశ్ రాజకీయం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఓ భారీ మలుపు తిరగబోతోంది. స్థానిక సంస్థల్లో ఏళ్ల తరబడి శాపంగా మారిన క్యాంప్ రాజకీయాలు , బేరసారాలు, బెదిరింపులకు శాశ్వతంగా చరమగీతం పాడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత కీలకమైన ప్రజాస్వామ్య సంస్కరణకు రూపకల్పన చేస్తున్నారు. మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, జిల్లా పరిషత్ ( చైర్మన్లు, మండల పరిషత్ అధ్యక్షులను ప్రజలే నేరుగా ఎన్నుకునే ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని పునరుద్ధరించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. పరోక్ష ఎన్నికల పేరిట స్థానిక సంస్థల్లో సాగుతున్న ప్రజాస్వామ్య హననాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు భావిస్తున్నారు. పరోక్ష ఎన్నికల విధానంలో గ్రామ, వార్డు స్థాయి ప్రజాప్రతినిధులను ఎన్నుకున్న తర్వాత, వారు తమ నాయకుడిని ఎన్నుకుంటారు. ఈ క్రమంలో అధికార బలం, ఆర్థిక ప్రాబల్యం, పోలీసు వ్యవస్థ దుర్వినియోగం పీక్ స్టేజ్‌కు చేరుకుంటాయి. మెజార్టీ రాని అధికార పార్టీలు కూడా ప్రతిపక్షాల నుంచి గెలిచిన ప్రజాప్రతినిధులను రిసార్టులకు తరలించడం, క్యాంపులు నిర్వహించడం, రకరకాల ఒత్తిళ్లకు గురిచేసి తమవైపు తిప్పుకోవడం ఆనవాయితీగా మారింది. చివరికి ప్రజల తీర్పు ఒకటైతే, పీఠంపై కూర్చునేది మరొకరయ్యే పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ అక్రమ సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే ప్రజల చేతికే నేరుగా ఓటు హక్కు ఇవ్వడమే ఏకైక మార్గమని భావిస్తున్నారు. సాధారణంగా ఏ అధికార పార్టీ కూడా ఇటువంటి ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని తీసుకురావడానికి సాహసించదు. ఎందుకంటే, పరోక్ష విధానం ఉంటే వార్డుల్లో సీట్లు తగ్గినా, సర్పంచ్ లేదా కౌన్సిలర్లను లొంగదీసుకుని మున్సిపాలిటీలు, జడ్పీలను కైవసం చేసుకునే వెసులుబాటు అధికారంలో ఉన్న పార్టీకి ఉంటుంది.

అయితే, అక్రమ మార్గాల్లో పీఠాలను దక్కించుకునే సంస్కృతి కంటే, పారదర్శకమైన ప్రజా తీర్పుకే ప్రాధాన్యత ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు వ్యూహంగా కనిపిస్తోంది. పరోక్ష ఎన్నికల్లో జరిగే కోట్లాది రూపాయల బేరసారాలకు స్వస్తి పలికితే, స్థానిక సంస్థల్లో జవాబుదారీతనం పెరుగుతుందనేది నమ్మకం. గత చరిత్రను పరిశీలిస్తే.. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. 1987లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలో తొలిసారిగా మున్సిపల్ చైర్మన్లు, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులకు నేరుగా ప్రజలే ఓటు వేసే విధానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తర్వాత 2000వ దశకం ప్రారంభంలో చంద్రబాబు హయాంలోనూ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లను నేరుగా ఎన్నుకునే పద్ధతి నడిచింది. అయితే, కౌన్సిల్‌లో ఒక పార్టీకి మెజార్టీ ఉండి, మేయర్, చైర్మన్ మరొక పార్టీకి చెందినవారు గెలిస్తే పాలనలో ప్రతిష్టంభన ఏర్పడుతోందనే నెపంతో తర్వాతి ప్రభుత్వాలు మళ్లీ పరోక్ష విధానానికే మొగ్గు చూపాయి. చట్టపరమైన కోణంలో చూస్తే.. భారత రాజ్యాంగంలోని 243అ పంచాయతీలు, 243ఖీ మున్సిపాలిటీలు నిబంధనల ప్రకారం స్థానిక సంస్థల అధ్యక్షుల ఎన్నికల విధానాన్ని నిర్ణయించే సర్వాధికారాలు రాష్ట్ర శాసనసభలకే ఉన్నాయి. దీనికోసం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం-1994 , అలాగే ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం-1965 , మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం-1994లకు అసెంబ్లీలో సవరణలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత కూటమికి అసెంబ్లీలో అత్యధిక మెజార్టీ ఉన్నందున, ఈ చట్టసవరణ చేయడం ప్రభుత్వానికి సునాయాసమైన ప్రక్రియే కానుంది. ఈ ప్రత్యక్ష విధానం అమల్లోకి వస్తే రాజకీయ పార్టీలపై, స్థానిక నాయకత్వంపై తీవ్ర ప్రభావం పడనుంది. కేవలం డబ్బు సంచులతో కౌన్సిలర్లను కొనుగోలు చేసే ధనస్వామ్య నాయకులకు కాలం చెల్లి, ప్రజల్లో మంచి గుర్తింపు, ఆమోదయోగ్యత ఉన్న నాయకులకే పార్టీలు బీ-ఫారాలు ఇవ్వాల్సి వస్తుంది. ఒక వేళ కౌన్సిల్‌లో ప్రతిపక్షాల బలం ఎక్కువగా ఉన్నా, ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడిన మేయర్, చైర్మన్ బడ్జెట్ ఆమోదం, పాలనా నిర్ణయాల్లో అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. అధికారంలో ఉండి కూడా పరోక్ష లబ్ధిని వదులుకుని ప్రత్యక్ష ఎన్నికలకు వెళ్లడం అనేది ఒక రాజకీయ తెగువగా అభివర్ణించవచ్చు.

# నిదానంగా సాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ

విజయవాడ, : రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ఆశించిన వేగంతో ముందుకు సాగడం లేదనే చర్చ రాజకీయ వర్గాల్లో కొనసాగుతోంది. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు ముగియడానికి కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ, నమోదవుతున్న స్పందన ఆశించిన స్థాయికి చేరుకోలేదని సమాచారం. దీంతో అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు కూడా ఈ పరిణామాలను ఆసక్తిగా గమనిస్తున్నాయి. అధికారుల సమాచారం ప్రకారం, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నమోదైన పురోగతి 50 శాతం మార్కును దాటలేదని తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఈ శాతం మరింత తక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో ఓటర్ల వివరాల సేకరణ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని చెబుతున్నారు. దీంతో నిర్ణయించిన గడువులోపు పూర్తి స్థాయిలో ప్రక్రియ పూర్తవుతుందా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నగర ప్రాంతాల్లో పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ అక్కడ కూడా ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల సంఘం ఇంటింటికీ అవసరమైన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేసినప్పటికీ, వాటిని పూర్తి వివరాలతో తిరిగి సమర్పించే విషయంలో ఓటర్ల నుంచి స్పందన తక్కువగా ఉందని తెలుస్తోంది. ఈ కారణంగా మొత్తం ప్రక్రియ మందగించినట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. రాజకీయ పార్టీల దృష్టిలో ఈ ప్రక్రియకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఎందుకంటే ఓటరు జాబితాలో పేర్లు సక్రమంగా నమోదు కావడం ఎన్నికల సమయంలో కీలక అంశంగా మారుతుంది. అందుకే అన్ని పార్టీలు తమ తమ కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి ఫారాలు సకాలంలో సమర్పించేలా చూడాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే చాలా మంది ఓటర్లకు ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన లేదని తెలుస్తోంది. ఫారాలు ఎలా నింపాలి, ఎవరికి ఇవ్వాలి, ఏ పత్రాలు అవసరం, పాత ఓటరు జాబితాలో పేరు లేకపోతే ఏం చేయాలి వంటి విషయాల్లో ఇంకా సందిగ్ధత కొనసాగుతోందని సమాచారం. ఈ పరిస్థితిని అధిగమించాలంటే



అధికారులు, రాజకీయ పార్టీలు, స్థానిక సిబ్బంది కలిసి ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు. ప్రత్యేకించి 2002 నాటి ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు, లేనివారు అనుసరించాల్సిన విధానం గురించి కూడా ప్రజలకు స్పష్టత కల్పించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకుని, గడువు ముగిసేలోపు దరఖాస్తులు పూర్తి చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురుకాకుండా ఉంటాయని సూచిస్తున్నారు. గడువు ముగిసే వరకు మిగిలిన రోజుల్లో నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంపై అధికారులు దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకర్తలను మరింత చురుకుగా రంగంలోకి దించి ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నాలు ప్రారంభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. మొత్తంగా చూస్తే, ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం. సరైన సమాచారం, అవసరమైన పత్రాలు, సమయానికి దరఖాస్తుల సమర్పణ వంటి అంశాలపై ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉంటేనే ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో విజయవంతమవుతుంది. లేకపోతే తుది ఓటరు జాబితాపై ప్రభావం పడే అవకాశం ఉందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# 13 మంది మంత్రులకే డేంజర్ బెల్స్



**విజయవాడ,** : ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇటీవలే రెండేళ్లు పూర్తి చేసుకుంది. గత ఎన్నికల్లో ఎవ్వరూ ఊహించని విధంగా కేవలం 11 సీట్లకు మాత్రమే పరిమితం అయిన వైఎస్సార్‌సీపీ అసలు ఇప్పట్లో పుంజుకుంటుందా ఆ పార్టీ కేడర్ రోడ్డెక్కుతారా ? అన్న సందేహాలు అందరిలోనూ కలిగాయి. కానీ ఆశ్చర్యంగా రెండేళ్లకే ఆ పార్టీ నాయకత్వం ఇస్తోన్న పిలుపునకు వైసీపీ కేడర్ ఉత్సాహంగా రోడ్లెక్కేస్తున్నారు. వైసీపీ ఇంత త్వరగా కోలుకుని మూడు పార్టీల కూటమి ప్రభుత్వంతో ఢీ అంటే ఢీ అనే పరిస్థితి వస్తుందని ఎవ్వరూ ఊహించి ఉండరు. దీనికి చాలా కారణాలు, తప్పులు కనిపిస్తున్నాయి. ఎమ్మెల్యేల ఇష్టారాజ్యం అయిపోయింది. ఎమ్మెల్యేలు ఎవ్వరూ ముఖ్యమంత్రి లేదా తమ పార్టీ అధినేతలు చెప్పినట్టు వినే పరిస్థితి లేదు. ఈ విషయంలో పరిస్థితి చేయిదాటిపోయింది. చంద్రబాబు గతానికి భిన్నంగా ఈ సారి తన కేబినెట్లో కొత్త వాళ్లకు అవకాశం ఇచ్చారు. వాళ్లలో ఎక్కువ మంది తొలిసారి అసెంబ్లీకి ఎన్నికైన వారు కూడా ఉన్నారు. వీళ్లు తమ శాఖల పరంగా పట్టు సాధించడంలోనూ , ఇటు పార్టీకి ఉపయోగపడడంలోనూ దారుణంగా విఫలమవుతున్నారు. తెలుగుదేశం నుంచి కేబినెట్ మంత్రులుగా ఉన్న వారిలో ఏకంగా 13 మంది కొత్తవాళ్లే ఉన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇదే కేబినెట్‌తో చంద్రబాబు ఎన్నికలకు వెళితే ఖచ్చితంగా ఇబ్బందులు తప్పవని పార్టీలో సీనియర్ నాయకులు తమ అంతర్గత చర్చల్లో సంభాషించుకుంటున్నారు. శాఖలకు మంత్రులుగా ఎవరు ఉన్నా .. జిల్లాల పరంగా పవర్ ఫుల్ వ్యక్తులు లేకపోతే ఖచ్చితంగా అది ఎన్నికలపై, జిల్లా అభివృద్ధిపై ప్రభావం చూపుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎన్నికలకు మరో మూడేళ్ల టైం కూడా లేదు.. అందుకే డైనమిక్‌గా ఉండేవాళ్లకే కేబినెట్లో చోటు కల్పించాల్సిన అవసరం ఉంది. కేబినెట్లో ఉన్న మంత్రుల్లో ఎక్కువ మంది మంత్రుల పనితీరుపై కూడా చంద్రబాబు, లోకేష్ ఇద్దరూ ఎంతమాత్రం సంతృప్తిగా లేరని అంటున్నారు. దసరాకు కాస్త అటూ ఇటూగా కేబినెట్లో మార్పులు, చేర్పులు ఉండవచ్చని అంటున్నారు. ఫస్ట్ టైం ఛాన్స్ మిస్ అయ్యిన వారికి రెండో విడతలో ఖచ్చితంగా ఛాన్స్ ఇస్తారని అంటున్నారు. తొలిసారి కేబినెట్లో చోటు దక్కించుకున్న వాళ్లలో అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, సుభాష్, సవిత, టి జీ భరత్, బి సి జనార్దన్ రెడ్డి , నిమ్మల రామానాయుడు, గుమ్మడి సంధ్యా రాణి, డోలా బాల వీరాంజనేయ స్వామి ఉండగా.. వీరిలో సగానికి పైగా మంత్రుల పనితీరు అసలు ఏ మాత్రం బాగోలేదంటున్నారు. విచిత్రం ఏంటంటే సీనియర్ ఎమ్మెల్యేలు మంత్రులుగా ఉన్నచోట కూడా ఆరోపణలు వస్తున్నాయి. రెవెన్యూ, విద్యుత్ శాఖ, ఆర్థికశాఖలపై కూడా ప్రజల్లోనూ, ప్రభుత్వ వర్గాల్లో అంత సంతృప్తి లేదంటున్నారు ఇక అన్నింటికి మించి కూటమి ప్రభుత్వంలో బిల్స్ వైసీపీ నేతలు చెప్పిన వాళ్లకు క్లియర్ అవుతున్నాయన్నది బయటకు వచ్చేసింది. టీజీ భరత్ వివాద రహితుడే అయినా ఆయన శాఖ ఆయన చేతుల్లో లేదంటున్నారు. రాష్ట్రానికి ఏ పరిశ్రమ, పెట్టుబడి వచ్చినా అది లోకేష్ ఖాతాలోకి వెళ్లిపోతోంది.

# మారుతీ నుండి త్వరలో ఏడు మోడల్స్ లాంచ్!

భారత ఆటోమొబైల్ దిగ్గజం మారుతీ సుజుకీ తన వ్యాపార వ్యూహంలో కీలక మార్పులు చేస్తోంది. హ్యాచ్‌బ్యాక్ (స్విఫ్ట్, ఆల్టో) మరియు సెడాన్ (డిజైర్, సియాజ్) విభాగాల్లో ఏళ్ల తరబడి అగ్రస్థానంలో కొనసాగుతున్న ఈ సంస్థ, ఇప్పుడు దేశంలో విపరీతమైన ఆదరణ పొందుతున్న ఎస్‌యూవీ (ూజఎ) సెగ్మెంట్‌పై ప్రధానంగా దృష్టి సారించింది. రాబోయే 5 నుండి 6 ఏళ్ల కాలంలో మార్కెట్లోకి ఏడు కొత్త ఎస్‌యూవీ మోడళ్లను లాంచ్ చేయనున్నట్లు కంపెనీ అధికారికంగా ప్రకటించింది.


దీనికి తోడు, దేశీయ ఆటోమొబైల్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తోందని, 2030-31 ఆర్థిక సంవత్సరం నాటికి భారతదేశంలో ఏటా 63 లక్షల కార్లు తయారయ్యే స్థాయికి మార్కెట్ చేరుకుంటుందని మారుతీ సుజుకీ అంచనా వేసింది. కేవలం వాహనాల ఉత్పత్తికే పరిమితం కాకుండా, పర్యావరణ అనుకూల హరిత ఇంధన (ఉతీవవని ఇనివతీబఎ) వినియోగాన్ని ప్రోత్సహించడంలోనూ మారుతీ సుజుకీ ముందు వరుసలో నిలుస్తోంది. బయోగ్యాస్ ఉత్పత్తిని పెంపొందించే దిశగా తొలి విడతలోనే ఏకంగా రూ. 561 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ ప్రకటించింది. సిఎన్‌జి మరియు ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు బయోగ్యాస్ ఆధారిత సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా కాలుష్యాన్ని

తగ్గించి ఇంధన స్వయంసమృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రణాళికలు మారుతీ సంస్థ మార్కెట్ వాటాను మరింత పెంచడమే కాకుండా, దేశీయ ఆటో పరిశ్రమలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

రాబోయే 5 నుండి 6 ఏళ్ల కాలంలో మార్కెట్లోకి ఏడు కొత్త ఎస్‌యూవీ మోడళ్లను లాంచ్ చేయనున్నట్లు కంపెనీ అధికారికంగా ప్రకటించింది.



## భారత్‌కు రూ. 19 లక్షల కోట్ల ప్రత్యామ్నాయ మార్కెట్



రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు చేసే దేశాలపై అమెరికా 100 శాతం వరకు అదనపు సుంకాలు విధించినా, భారత్ తన ఎగుమతులను ఇతర దేశాలకు మళ్లించే అవకాశం ఉందని ఆర్థికవేత్త ఎస్ పీ శర్మ తెలిపారు. అమెరికాకు భారత్ ప్రస్తుతం ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులకే మరో 15 దేశాల్లో దాదాపు 200 బిలియన్ డాలర్ల(రూ. 19.04 లక్షల కోట్ల) మార్కెట్ అందుబాటులో ఉందని ఆయన చెప్పారు.

అమెరికాకు భారత్ చేసే వస్తువుల ఎగుమతుల విలువ సుమారు 87?88 బిలియన్ డాలర్లు(రూ. 8.37 లక్షల కోట్లు) కాగా, నెదర్లాండ్స్, ఫ్రాన్స్, యూకే, లాటిన్ అమెరికా దేశాలు, సౌదీ అరేబియా, యూఏఈ, నేపాల్ వంటి మార్కెట్లలో ఇదే ఉత్పత్తులకు మరింత స్థలం ఉందని శర్మ పేర్కొన్నారు. అంతేకాకుండా, అమెరికాకు భారత ఎగుమతులు 10?15 శాతం వృద్ధి చెందుతుంటే, ఇతర మార్కెట్లకు ఎగుమతుల వృద్ధి 20?25 శాతం మధ్య ఉందని ఆయన చెప్పారు.

అంటే, అమెరికా మార్కెట్ కీలకమైనదే అయినా, భారత్ దానిపైనే పూర్తిగా ఆధారపడాల్సిన పరిస్థితి లేదని ఆయన స్పష్టం చేశారు. సుంకాల అనిశ్చితి ఉన్నప్పటికీ భారత ఎగుమతులు 2024-25లో 86.5 బిలియన్ డాలర్ల(రూ. 8.23 లక్షల కోట్ల) నుంచి 2025-26లో 87.3 బిలియన్ డాలర్ల(రూ. 8.31 లక్షల కోట్ల)కు పెరగడం కూడా ఎగుమతిదారుల సామర్థ్యాన్ని చూపిస్తోందని శర్మ అన్నారు. అయితే, అమెరికా భారత్‌కు ఇప్పటికీ అత్యంత ముఖ్యమైన వాణిజ్య భాగస్వాముల్లో ఒకటిగానే ఉంది. అమెరికా మార్కెట్లో భారత ఉత్పత్తులకు అధిక డిమాండ్ ఉండటం, ధరల విషయంలో భారత్ పోటీ పడుతుండటం, ముఖ్యంగా శ్రమ ఆధారిత ఉత్పత్తులను పెద్ద ఎత్తున సరఫరా చేయడం దీనికి కారణం. అందుకే రెండు దేశాలు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగిస్తున్న సమయంలో భారీ సుంకాలు విధించడం ఇరు దేశాలకూ నష్టమేనని శర్మ అభిప్రాయపడ్డారు. భారత్ తక్కువ ఖర్చుతో మెరుగైన సరఫరాదారుగా ఉండటంతో, భారత ఉత్పత్తులపై 100 శాతం వరకు సుంకాలు విధిస్తే ఆ ప్రభావం అమెరికా వినియోగదారులపైనా పడొచ్చని ఆయన అన్నారు. దిగుమతి ఖర్చులు పెరగడంతో అమెరికాలో వస్తువుల ధరలు పెరిగి, ద్రవ్యోల్బణ ఒత్తిడి మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.

## సంస్కరణల వేగం పెంచండి.. వ్యాపారం సులభం చేయండి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణలను మరింత వేగంగా అమలు చేసి,వ్యాపారం చేయడం సులభతరం చేయాలని ప్యాసింజర్ కార్ల దిగ్గజం మారుతీ సుజుకి ఛైర్మన్ ఆర్ సీ భార్గవ పిలుపునిచ్చారు. సంపదను సృష్టించే సంస్కరణలకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని, ప్రభుత్వం-ప్రతిపక్షాలు కలిసి ఆ అదనపు వనరులను మరింత సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి వినియోగించాలని ఆయన సూచించారు. సాంకేతికత వినియోగాన్ని పెంచితే అవినీతి, జాప్యాలు తగ్గడంతో పాటు ఉత్పత్తి వ్యయాలు కూడా తగ్గుతాయని భార్గవ అన్నారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత ఆటో మార్కెట్‌లో కనిపిస్తున్న వేగాన్ని ప్రస్తావిస్తూ, 2030-31 నాటికి భారత కార్ల మార్కెట్ 61-63 లక్షల యూనిట్లకు చేరొచ్చని, చిన్న కార్ల అమ్మకాలు కూడా గత ఐదేళ్లతో పోలిస్తే వేగంగా పుంజుకునే అవకాశం ఉందని చెప్పారు.

కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి వచ్చిన తర్వాత 2025 ద్వితీయార్థంలో మారుతీ రిటైల్ అమ్మకాలు 17 శాతం పెరిగాయని, 2026-27 తొలి త్రైమాసికంలో పరిశ్రమ 28 శాతం వృద్ధి చెందగా, కంపెనీ అమ్మకాలు 38 శాతం పెరిగాయని తెలిపారు. ఇదే సమయంలో, నెట్‌జీరో లక్ష్యాన్ని చేరుకోవడానికి ఒకే ఇంధన సాంకేతికతపై ఆధారపడకుండా అనేక మార్గాలను ఉపయోగించాల్సిన అవసరం ఉందని భార్గవ అన్నారు. స్థానిక వనరులతో పెద్ద ఎత్తున బయోగ్యాస్ ఉత్పత్తి చేసి, దిగుమతి చేసుకునే సీఎన్‌జీకి ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## భారీగా పసిడి,వెండి దిగుమతులు...



దిల్లీ: మనదేశంలోకి పసిడి, వెండి దిగుమతులు ఏప్రిల్‌లో భారీగా పెరిగాయి. ఈ లోహాలపై కస్టమ్స్ సుంకాన్ని పెంచినందున, రాబోయే నెలల్లో ఈ దిగుమతులు తగ్గొచ్చని వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ అంచనా వేస్తున్నారు. పసిడి దిగుమతులు 81.69% పెరిగి 5.62 బి. డాలర్ల (సుమారు రూ.52,000 కోట్ల)కు చేరుకున్నాయి. వెండి దిగుమతులు 157.16% వృద్ధితో 411 మి. డాలర్ల(దాదాపు రూ.3,800 కోట్ల)కు చేరాయి. 2025-26 మొత్తంమీద 71.98 బిలియన్ డాలర్ల (సుమారు రూ.6.69 లక్షల కోట్ల) పసిడి దిగుమతి అయ్యింది. 2024-25 కంటే విలువ పరంగా ఇది 24% అధికం. పరిమాణం పరంగా 4.76% తగ్గి 721.03 టన్నులకు పరిమితమైంది, యూఏఈకి ఇచ్చిన టారిఫ్ కోటా మినహాయింపు(టీఆర్‌క్యూ) వాటా ఇందులో 8.58 టన్నులే ఉందని అగర్వాల్ తెలిపారు. 2025-26లో వెండి దిగుమతులు 150% వృద్ధితో 12 బి. డాలర్లకు చేరుకున్నాయి. పరిమాణ పరంగా 42% పెరిగి 7334.96 టన్నులుగా నమోదైంది. మొత్తం ఎగుమతుల్లో 13.78% వృద్ధి ఏప్రిల్‌లో మొత్తం భారత ఎగుమతులు 13.78% పెరిగి 43.56 బి. డాలర్ల (సుమారు రూ.4 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. వృద్ధి పరంగా ఇవి 5 నెలల గరిష్ఠం కాగా, పరిమాణం పరంగా నాలుగేళ్లలోనే అత్యధిక నెలవారీ ఎగుమతులు ఇవే.

## పెరిగిన కోళ్ల దాణా ధరలు



మాంసం ప్రియులకు త్వరలో పెద్ద షాక్ తగలనుంది. కోళ్ల దాణా ధరలు భారీగా పెరిగినందున రాబోయే రోజుల్లో చికెన్ ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. గతంలో టన్ను సోయాబీన్ ముప్పై వేల రూపాయల నుండి ముప్పై ఐదు వేల రూపాయలు ఉండేది. ఇప్పుడు ఆ ధరలు రెట్టింపు అయ్యాయి.

అదేవిధంగా మొక్కజొన్న, వేరుశనగ చెక్క, నూకల ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. దాణా ధరలు ఇలాగే పెరిగితే మార్కెట్లో కేజీ చికెన్ ధర మూడు వందల రూపాయలు దాటే ఛాన్స్ ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. మార్కెట్లో సోయాబీన్ ఉత్పత్తి భారీగా తగ్గిపోయింది. దీనికి తోడు మొక్కజొన్నను విరివిగా ఇథనాల్ తయారీకి ఉపయోగిస్తున్నారు. దీనివల్ల దాణా తయారీకి కావాల్సిన ముడి పదార్థాల కొరత తీవ్రమైంది.

డిమాండ్ ఎక్కువగా ఉండి సప్లై తగ్గిపోవడంతో నిర్వహణ వ్యయం తడిసి మోపెడవుతోంది. కోళ్ల పెంపకం దారులు ఈ భారాన్ని మోయలేక సతమతమవుతున్నారు. ఫలితంగా ఈ ప్రభావం నేరుగా చికెన్ రేట్ల మీద పడుతోంది. ఈ పరిణామాల కారణంగా పౌల్ట్రీ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. సామాన్య ప్రజల బడ్జెట్ పై ఇది అదనపు భారాన్ని మోపుతోంది. ఇప్పటికే అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిన వేళ, ఇప్పుడు చికెన్ ధరలు కూడా పెరిగితే మాంసం ప్రియులకు ఇబ్బందులు తప్పవు. ప్రభుత్వం స్పందించి ముడి పదార్థాల ధరలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.


## దేశంలో రూ. 26.75 లక్షల కోట్ల రికార్డు పెట్టుబడులు



ప్రపంచ అనిశ్చితులు కొనసాగుతున్నా భారత్‌లో పెట్టుబడుల ప్రణాళికలు మాత్రం జోరుగా సాగుతున్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 5 మధ్య దేశంలో ఏకంగా రూ. 26.75 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రకటనలు వచ్చాయని బ్యాంక్ ఆఫ్ బరోడా ఆర్థిక పరిశోధన విభాగం తెలిపింది. అయితే ఈ పెట్టుబడులన్నీ అన్ని రంగాలకూ సమానంగా చేరడం లేదు. ప్రతిపాదిత పెట్టుబడుల్లో 56 శాతం అంటే రూ. 14.98 లక్షల కోట్లు ఐటీ ఆధారిత సేవల (ఐటీఈస్) రంగానికే చెందినవి. ఇందులో దాదాపు 99 శాతం డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రాజెక్టులకే కేటాయించారు. మరోవైపు వినియోగదారులపై ఆధారపడే రంగాల్లో పెట్టుబడి ఆసక్తి చాలా తక్కువగా ఉంది. ఆటోమొబైల్స్ సహా వినియోగ వస్తువుల రంగంలో ప్రకటించిన పెట్టుబడులు రూ. 2,000 కోట్లకంటే తక్కువగా ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్‌లో సుమారు రూ. 51,000 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు రాగా, ఇందులో దాదాపు మూడింట రెండు వంతులు సోలార్ సెల్స్, బ్యాటరీలకే వెళ్లాయి. పునరుత్పాదక ఇంధన రంగంలో మరో రూ. 25,000 కోట్ల పెట్టుబడులు ప్రతిపాదించగా, ఇవి ప్రధానంగా సౌర విద్యుత్ ప్రాజెక్టులకే సంబంధించినవి. పెట్టుబడుల రెండో పెద్ద గమ్యస్థానంగా సంప్రదాయ విద్యుత్ రంగం నిలిచింది.ఏడు కంపెనీలు మొత్తం రూ. 6.86 లక్షల కోట్ల పెట్టుబడులను ప్రతిపాదించాయి. ఇందులో నాలుగుకంపెనీలు అణు విద్యుత్ ప్రాజెక్టులపై ఏకంగా రూ.6.5 లక్షల కోట్ల ఖర్చు చేయనున్నాయి. మౌలిక సదుపాయాల నిర్మాణం పెరగడంతో అల్యూమినియం, ఉక్కు రంగాల్లోనూ పెట్టుబడులు ఊపందుకుంటున్నాయని నివేదిక తెలిపింది. మొత్తం పెట్టుబడి ప్రకటనల్లో దేశీయ ప్రైవేట్ కంపెనీల వాటా ఏకంగా 86 శాతంగా ఉంది. విదేశీ ప్రైవేట్ కంపెనీలు 7.9 శాతం, కేంద్ర ప్రభుత్వ సంస్థలు 5.6 శాతం, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు 0.4 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

## గృహ రుణాలపై ఆర్బీఐ శుభవార్త....

సామాన్యుల సొంత ఇళ్ల కల సాకారం చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త అందించింది. గ్రామీణ సహకార బ్యాంకుల్లో హోం లోన్ల నిబంధనలను సులభతరం చేస్తూ ఆర్బీఐ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ తాజా నిర్ణయం ద్వారా గ్రామాల్లో నివసించే ప్రజలు తక్కువ వడ్డీకే పెద్ద మొత్తంలో గృహ రుణాలు పొందే అవకాశం లభించింది. ఇన్నాళ్లు ఈ బ్యాంకుల్లో రుణ పరిమితి తక్కువగా ఉండటంతో ఇబ్బంది పడిన మధ్యతరగతి ప్రజలకు ఇది నిజంగా పెద్ద ఊరట కలిగించే అంశం. గ్రామీణ సహకార బ్యాంకుల్లో డిపాజిట్ల స్థాయిని బట్టి రుణాల మొత్తాన్ని భారీగా పెంచడం జరిగింది. ఇప్పుడు డిపాజిట్ల పరిమాణాన్ని బట్టి రూ.60 లక్షల నుంచి రూ.3 కోట్ల వరకు హోం లోన్లు మంజూరు చేయనున్నారు. ముఖ్యంగా రూ.1,000 కోట్లకు పైగా డిపాజిట్లు ఉన్న బ్యాంకులు తమ పరిధిలోని ఖాతాదారులకు అత్యధికంగా రూ.3 కోట్ల వరకు గృహ రుణం అందించే వెసులుబాటును కల్పించాయి.పెద్ద మొత్తంలో లోన్లు తీసుకోవడంతో పాటు తిరిగి చెల్లించేందుకు తగిన సమయం కూడా కల్పించారు. ఈ తాజా నిర్ణయం ద్వారా గ్రామాల్లో నివసించే ప్రజలు తక్కువ వడ్డీకే పెద్ద మొత్తంలో గృహ రుణాలు పొందే అవకాశం లభించింది. ఇన్నాళ్లు ఈ బ్యాంకుల్లో రుణ పరిమితి తక్కువగా ఉండటంతో ఇబ్బంది పడిన మధ్యతరగతి ప్రజలకు ఇది నిజంగా పెద్ద ఊరట కలిగించే అంశం. గ్రామీణ



సహకార బ్యాంకుల్లో డిపాజిట్ల స్థాయిని బట్టి రుణాల మొత్తాన్ని భారీగా పెంచడం జరిగింది. ఇప్పుడు డిపాజిట్ల పరిమాణాన్ని బట్టి రూ.60 లక్షల నుంచి రూ.3 కోట్ల వరకు హోం లోన్లు మంజూరు చేయనున్నారు. రూ.1,000 కోట్లకు పైగా డిపాజిట్లు కలిగిన బ్యాంకుల్లో తీసుకునే రుణాలకు గరిష్టంగా 20 ఏళ్ల వరకు కాలపరిమితి వర్తిస్తుంది.

# హెచ్ఎండీఏ సరికొత్త మాస్టర్ ప్లాన్..
# చిరు వ్యాపారుల కోసం వెండర్ జోన్లు

**హైదరాబాద్,** : హైదరాబాద్ నగరంలో చౌరస్తాలు, రోడ్ల పక్కన ఉన్న చిన్న చిన్న ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా కాపాడేందుకు, వాటి ద్వారా ఆదాయం పొందేందుకు హెచ్ఎండీఏలోని హుమ్డా సరికొత్త ప్రణాళిక రూపొందించింది. అక్రమ ఆక్రమణలను అరికట్టడంతో పాటు ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ఈ స్థలాల్లో వెండర్ జోన్లు ఏర్పాటు చేసి షాపులు నిర్మించాలని నిర్ణయించారు. మొదటి దశలో అమీర్ పేట జంక్షన్, సత్యం థియేటర్ ఎదురుగా ఉన్న స్థలాల్లో ఈ వెండర్ జోన్లను అభివృద్ధి చేయనున్నారు. ఇక్కడ షాపులను నిర్మించి చిరు వ్యాపారులకు అద్దెకు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి శాశ్వత ఆదాయం సమకూరుతుందని అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణల బారిన పడుతున్న చిన్నచిన్న ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడంతో పాటు వాటి ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూర్చే దిశగా హెచ్ఎండీఏ పరిధిలోని హుమ్డా కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని ప్రధాన చౌరస్తాలు, రోడ్ల సమీపంలో నిరుపయోగంగా ఉన్న చిన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి, వాటిని ఆధునిక వెండర్ జోన్ల రూపంలో అభివృద్ధి చేయాలని భావిస్తోంది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధుల్లోని పలు ప్రాంతాలలో ఈ సరికొత్త ప్రణాళికను అమలు చేయడానికి అధికారులు పకడ్బందీ సన్నాహాలు చేస్తున్నారు. నగరంలో చాలా చోట్ల ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు, ఫుట్‌పాత్‌లను కొందరు ఆక్రమించుకుని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండగా.. ప్రభుత్వానికి చెందిన విలువైన ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హుమ్డా అధికారులు చక్కని ప్రణాళిక సిద్ధం చేశారు. ఆయా స్థలాల్లో చిన్నచిన్న శాశ్వత షాపులు నిర్మించి వాటిని రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు అద్దెకు కేటాయించనున్నారు. దీనివల్ల ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు ప్రభుత్వ భూములు కబ్జాదారుల నుంచి సురక్షితంగా ఉంటాయి. అంతేకాకుండా చిరు వ్యాపారులకు శాశ్వత ఉపాధి లభించి వారి జీవనోపాధి మెరుగుపడుతుంది. ఈ ప్రత్యేక




ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలను అధికారులు గుర్తించారు. ముఖ్యంగా అమీర్ పేట జంక్షన్, సత్యం థియేటర్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా వాహనాల పార్కింగ్, చిన్న డబ్బాలు, తోపుడు బండ్ల వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల నిత్యం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో తొలి విడతగా అమీర్ పేట ప్రాంతంలోనే అధికారికంగా వెండర్ జోన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులతో షాపులను నిర్మించి చిరు వ్యాపారులకు కేటాయించడం ద్వారా ప్రభుత్వానికి క్రమం తప్పకుండా అద్దెల రూపంలో ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మొదటి దశ ప్రయోగం విజయవంతమైన తర్వాత నగరంలోని జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీ పరిధుల్లో ఉన్న మిగతా ప్రధాన చౌరస్తాలు, రోడ్ల పక్కన ఉన్న ఖాళీ స్థలాలను కూడా ఇదే పద్ధతిలో అభివృద్ధి చేయాలని హుమ్డా ప్రణాళిక రూపొందించింది. స్థానిక ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారుల సహకారంతో ఈ సర్వేను వేగవంతం చేస్తున్నారు. అనధికార ఆక్రమణలను తొలగించి పారదర్శకమైన విధానంలో అర్హులైన చిరు వ్యాపారులకే ఈ షాపులను కేటాయించనున్నారు. దీనిద్వారా ప్రభుత్వ స్థలాలకు శాశ్వత రక్షణ లభించడంతో పాటు ప్రభుత్వ ఖజానాకు నగర ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అదనపు ఆదాయం సమకూరుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# నల్గొండ కాంగ్రెస్ లో చిచ్చు..?

**నల్గొండ,** : ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో విభేదాలు మళ్లీ బహిర్గతం అయ్యాయి. కోమటిరెడ్డి బ్రదర్స్‌పై ఎమ్మెల్యే మందుల సామేల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తనకు సమాచారం ఇవ్వకుండా తన నియోజకవర్గంలోకి వచ్చారని.. ప్రోటోకాల్ ఉల్లంఘించారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రోడ్డు మంజూరు కోసం మంత్రి కోమటిరెడ్డి తిప్పించుకున్నారని.. రాజ్‌గోపాల్ రెడ్డి పార్టీ మారి తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చారని మండిపడ్డారు. తప్పుడు వ్యక్తిని గెలిపించానని రాజగోపాల్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కోమటిరెడ్డి సోదరులపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలతో.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న అంతర్గత విబేధాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. తన తుంగతుర్తి నియోజకవర్గంపై కోమటిరెడ్డి బ్రదర్స్ పెత్తనం ఏంటని మందుల సామేల్ నిలదీశారు. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కల్లోలం బయటికి వచ్చింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితోపాటు.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై సొంత పార్టీ ఎమ్మెల్యే మందుల సామేల్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తనకు సమాచారం ఇవ్వకుండా తన నియోజకవర్గంలో పర్యటించడం ప్రోటోకాల్‌కు విరుద్ధమని ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా మీ రాజ్యం అనుకుంటున్నారా అంటూ ప్రశ్నించిన మందుల సామేల్.. తుంగతుర్తి, నకిరేకల్ నియోజకవర్గాల గురించి వ్యాఖ్యలు చేసే ముందు మునుగోడు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి హితవు పలికారు. తాము ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలిచామని.. ఎవరి దయాదాక్షిణ్యాలతో ఈ పదవిలోకి రాలేదని స్పష్టం చేశారు. తన నియోజకవర్గ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని తీవ్ర హెచ్చరికలు చేసిన మందుల సామేల్.. కాంగ్రెస్ పార్టీ కోసం లంబాడా సామాజిక వర్గం చేసిన సేవలను గుర్తించి వారికి మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తన హక్కులను కాలరాస్తే పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానని కూడా హెచ్చరించారు. 2 కిలోమీటర్ల రోడ్డు కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చుట్టూ వందసార్లు తిరిగానని మందుల సామేల్ పేర్కొన్నారు. మంత్రిగా ఆయన



ఏం చేశారని ప్రశ్నించారు. రాజగోపాల్‌రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గం గురించి ఎందుకని నిలదీశారు. తన నియోజకవర్గం జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని.. ఒకవేళ ప్రొటోకాల్ ఉల్లంఘించి.. తనకు సమాచారం లేకుండా తన నియోజకవర్గంలో అడుగుపెట్టే అధికారం ఎవరు ఇచ్చారని హెచ్చరించారు. మందుల సామేల్ తుంగతుర్తిలోనే ఉంటాడు ఖబడ్దార్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యక్తిగతంగా తనకు మందుల సామేల్‌తో ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు. ఈ సందర్భంగా తుంగతుర్తి కాంగ్రెస్ కార్యకర్తలకు క్షమాపణలు చెబుతున్నానని పేర్కొన్నారు. అదే సమయంలో మందుల సామేల్‌కు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే టికెట్ ఇప్పించడంలో తానే కీలక పాత్ర పోషించానని తెలిపారు. ఆయనకు టికెట్ ఇవ్వడానికి ముందు తన ఇంటికి మందుల సామేల్ 100 సార్లు వచ్చాడని రాజ్‌గోపాల్ రెడ్డి తెలిపారు. పోటీలో చాలా మంది ఉన్నా మాట ఇచ్చినందుకు మందుల సామేల్‌కు టికెట్ ఇప్పించి, గెలిపించానని పేర్కొన్నారు. ఎన్నికల్లో మందుల సామేల్ గెలుపు కోసం ప్రచారం కూడా చేశానని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు మాత్రం ఒక తప్పుడు వ్యక్తిని గెలిపించానని బాధపడుతున్నానని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడటం తన బాధ్యత అని పేర్కొన్న రాజగోపాల్‌రెడ్డి.. పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమని తేల్చి చెప్పారు.

# పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పిస్తే..
# నెలకు 25 కిలోల బియ్యం, రైస్ కుక్కర్, సైకిల్



**నల్గొండ,** : ప్రభుత్వ పాఠశాలను కాపాడేందుకు గ్రామపంచాయతీ వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించే కుటుంబాలకు నెలకు 25 కిలోల అదనపు బియ్యం, ఒక రైస్ కుక్కర్, ఐదో తరగతి పూర్తయ్యాక సైకిల్ అందించనున్నట్లు ప్రకటించింది. అదనంగా స్కూల్ బ్యాగ్, నోట్‌బుక్స్, విద్యా సామగ్రి ఉచితంగా ఇవ్వనున్నారు. సర్పంచ్ నేతృత్వంలోని ఈ పథకం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమై సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు సూర్యాపేట జిల్లా నాగులపహాడ్ గ్రామపంచాయతీ వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించిన ప్రతి కుటుంబానికి నెలకు 25 కిలోల అదనపు బియ్యం, ఒక రైస్ కుక్కర్, ఐదో తరగతి పూర్తిచేసిన విద్యార్థికి కొత్త సైకిల్ అందజేయనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ప్రస్తుతం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఎక్కువగా మొగ్గుచూపడంతో ప్రభుత్వ పాఠశాల్లో అడ్మిషన్లు భారీగా తగ్గిపోయాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే పాఠశాల మూతపడే ప్రమాదం ఉందని.. గుర్తించిన నాగులపహాడ్ గ్రామపంచాయతీ, ప్రభుత్వ బడిని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రకటించింది. నాగులపహాడ్ సర్పంచ్ నిరంజన్ రెడ్డి నేతృత్వంలోని గ్రామపంచాయతీ, విద్యార్థులకు విద్యతో పాటు కుటుంబాలకు కూడా ఆర్థికంగా కొంత ఊరటనిచ్చేలా ఈ పథకాన్ని రూపొందించింది. బియ్యం, రైస్ కుక్కర్, సైకిల్‌తో పాటు ప్రతి విద్యార్థికి ఉచితంగా స్కూల్ బ్యాగ్, నోట్‌బుక్స్, ఇతర విద్యా సామగ్రిని కూడా అందించనున్నట్లు వెల్లడించింది. ఈ నిర్ణయానికి ఉపసర్పంచ్ రాయి రమేష్‌తో పాటు వార్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని.. గ్రామంలోని ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను ప్రభుత్వ బడిలోనే అభ్యసించాలని కోరారు. "మన ఊరి బడిని మనమే బతికించుకుందాం" అనే సందేశంతో గ్రామపంచాయతీ చేపట్టిన ఈ కార్యక్రమం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు తీసుకున్న ఈ వినూత్న చర్యపై పలువురు ప్రశంసలు కురిపిస్తుండగా.. ఇతర గ్రామాలు కూడా ఇలాంటి కార్యక్రమాలను అమలు చేయాలని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవలి కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటం గమనార్హం. ప్రైవేటు స్కూళ్లను వదిలేసి.. ప్రభుత్వ స్కూళ్ల వైపు అడుగులు వేస్తున్నారు

## పాలిమర్స్ నోట్లు రెడీ

ముంబై, : దేశంలో రూ.10, రూ.20 డినామినేషన్‌లలో పాలిమర్ నోట్లను ప్రవేశపెట్టాలని కేంద్రం నిర్ణయించింది. 2012లోనే ఈ ఆలోచన చేసినా.. అనేక అవాంతరాలతో అమలు కాలేదు. తాజాగా ఆర్‌బీఐ పాలిమర్ కరెన్సీ ముద్రించాలని నిర్ణయించింది. దీంతో చాలా మందిలో ఇప్పటికే చలామణిలో ఉన్న కాగితపు నోట్లు రద్దు అవుతాయా ఇప్పటికే చలామణిలో ఉన్న కాగితపు నోట్లు రద్దు అవుతాయా ఒక సందేహం ఏర్పడింది. దీనికి కేంద్రం వివరణ ఇచ్చింది. కొత్త నోట్లు వచ్చినంత మాత్రాన పాతవి రద్దు చేయమని స్పష్టం చేసింది. రెండు రకాల నోట్లు కలిసి మార్కెట్‌లో ఉంటాయని తెలిపింది. కొత్త పాలిమర్ నోట్ల ప్రవేశం పాత కాగితపు నోట్ల స్థానాన్ని పూర్తిగా భర్తీ చేసేది కాదు. ప్రస్తుతం చలామణిలో ఉన్న నోట్లు కొనసాగుతాయి. ప్రజలు తమ దగ్గర ఉన్న కాగితపు నోట్లను ఏ మార్పు లేకుండా ఉపయోగించవచ్చు. రెండు రకాల నోట్లు ఏకకాలంలో మార్కెట్‌లో ఉండటంతో ఎలాంటి గందరగోళం లేదా అసౌకర్యం కలగదు. ఇది సాధారణంగా కరెన్సీ మార్పులలో జరిగే దశలవారీ విధానమే. నోట్ల మన్నిక పెంచడమే ప్రధాన లక్ష్యంగా కేంద్రం పాలిమర్ నోట్లు ముద్రించాలని నిర్ణయించింది. కాగితపు నోట్లు త్వరగా చిరిగిపోతాయి, మురికి పడతాయి, నీటికి లేదా వాతావరణ పరిస్థితులకు తట్టుకోలేవు.

# సివిల్ సర్వెంట్లపై ఏసీబీ గురి..!




**హైదరాబాద్,** : తెలంగాణ అవినీతి నిరోధక శాఖ రాష్ట్రంలో ఇప్పటివరకు ఎన్నడూ లేని స్థాయిలో అక్రమార్కులైన అధికారులపై సమగ్ర దోపిడీ చిట్టా ను సిద్ధం చేసి విరుచుకుపడుతోంది. గత ప్రభుత్వాల హయాంలో లేదా సురక్షితమైన లొసుగులను వాడుకుని లంచాల ఆరోపణల నుంచి తప్పించుకున్నామని భావిస్తున్న అనేక శాఖల అధికారుల పాత ఫైళ్లను ఏసీబీ తిరిగి తోడుతోంది. ముఖ్యంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, ఇంజనీరింగ్ , జీహెచ్ఎంసీ, ఆర్‌టీఏ, పోలీసు శాఖల్లో క్వాసి-జ్యుడీషియల్ , సివిల్ అధికారాలను అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయలు గడించిన ఉన్నతాధికారులను టార్గెట్ చేస్తూ పక్కా ఆధారాలతో దాడులకు రంగం సిద్ధం చేసుకుంది. సాధారణంగా రాష్ట్ర ఏసీబీకి ఐఏఎస్ , ఐపీఎస్ వంటి అఖిల భారత సర్వీసు అధికారులపై దాడులు చేసే అధికారం ఉందా? అనే సాంకేతిక సందేహం కలగడం సహజం. చట్టపరంగా, నిరోధక చట్టం సెక్షన్ 17a ప్రకారం, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై విచారణ లేదా దాడులు నిర్వహించాలంటే ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. అయితే, రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీకి సంపూర్ణ స్వేచ్ఛను ఇవ్వడంతో పాటు, ముఖ్య కార్యదర్శి స్థాయి నుండి అవసరమైన చట్టబద్ధ ఆమోదాలు ముందస్తుగానే లభిస్తుండటంతో ఏసీబీకి సాంకేతిక, న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. దీనివల్ల ప్రాథమిక ఆధారాలు ఉన్న ఏ స్థాయి ఉన్నతాధికారి ఇంటిపైనైనా దాడి చేసేందుకు ఏసీబీకి సర్వహక్కులు లభించాయి. ఈ విడత ఏసీబీ వ్యూహం గతంలో కంటే చాలా భిన్నంగా, అత్యంత శాస్త్రీయంగా ఉంది. దాదాపు 65 మందికి పైగా ఉన్నతాధికారుల జాబితాను తయారు చేసిన ఏసీబీ, వారి ఆదాయానికి మించిన ఆస్తుల వివరాలను ఆరు నెలల పాటు నిఘా పెట్టి సేకరించింది. ఆస్తులను బినామీల పేరిట మార్చడం, రియల్ ఎస్టేట్ రంగాలు, విదేశీ ఖాతాల్లోకి మళ్లించడం వంటి సంక్లిష్టమైన నెట్‌వర్క్‌లను ఏసీబీ ఇంటెలిజెన్స్ ఛేదించింది. లంచం తీసుకుంటూ దొరికిపోయే "ట్రాప్" కేసులతో పాటు, ఆదాయానికి మించిన ఆస్తుల కేసులపైనే ప్రధానంగా దృష్టి సారించడం వల్ల బ్యూరోక్రసీలోని కీలక స్థానాల్లో ఉన్నవారు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా రెవెన్యూ , ల్యాండ్ సర్వే విభాగాల్లోని క్వాసి-జ్యుడీషియల్ వివాదాలను పరిష్కరించే క్రమంలో అధికారులు వందల కోట్ల విలువైన వివాదాస్పద భూములను అక్రమంగా క్రమబద్ధీకరించిన ఆధారాలు ఏసీబీ చేతికి చిక్కాయి. పాత క్వాసి-జ్యుడీషియల్ ఆర్డర్లను, సివిల్ కాంట్రాక్టుల మంజూరు ఫైళ్లను తిరగదోడుతుండటంతో గతంలో కీలక పదవుల్లో పనిచేసి, ప్రస్తుతం లూప్‌లైన్ లేదా కీలక శాఖల్లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా ఈ ముప్పు పొంచి ఉంది. కేవలం క్షేత్రస్థాయి సిబ్బందిపైనే కాకుండా, అవినీతి మూలాలైన ఉన్నతాధికారుల వైపు ఏసీబీ దృష్టి మళ్లడం పరిపాలనా యంత్రాంగంలో పెద్ద ఎత్తున కలకలం రేపుతోంది.

అంతేకాకుండా, ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా నేతృత్వంలో ఈ వ్యవస్థలోనే అంతర్గత ప్రక్షాళ వేగంగా జరుగుతోంది. దాడుల సమాచారం ముందుగానే లీక్ కాకుండా ఉండేందుకు అత్యంత రహస్య బృందాలను రంగంలోకి దించడం, సోదాల సమయాన్ని డిజిటల్ సాక్ష్యాలుగా రికార్డు చేయడం వంటి సంస్కరణలు తెచ్చారు. గడిచిన కొద్ది నెలల్లోనే 190కి పైగా కేసులు నమోదు చేసి 14 ఏళ్ల రికార్డును తిరగరాయడం, ప్రభుత్వంలో రాజకీయ సంకల్పం స్పష్టంగా ఉందనడానికి నిదర్శనంగా మారుతోంది. ఈ క్రాక్‌డౌన్ కేవలం అక్రమార్కులను పట్టుకోవడానికే పరిమితం కాకుండా, రాష్ట్ర పౌర సేవల వ్యవస్థలో ఒక స్పష్టమైన హెచ్చరికను పంపడానికి ఉపయోగపడుతుంది. ప్రభుత్వాలు మారినా, పాత అక్రమాలపై విచారణ తప్పదనే భావన అధికారుల్లో కలిగించడం ద్వారా పరిపాలనలో పారదర్శకత తేగలమని ప్రభుత్వం భావిస్తోంది. రాబోయే రోజుల్లో వెలువడే ఐఏఎస్, ఐపీఎస్‌ల అరెస్టులు లేదా దాడుల వార్తలు తెలంగాణ రాజకీయ, పాలనా వర్గాల్లో మరిన్ని ప్రకంపనలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఐదేళ్లలో 100 శాతం పెరిగిన బిలీయనర్లు

**న్యూఢిల్లీ,:** భారతదేశంలోని అత్యంత సంపన్నుల క్లబ్ ఇప్పుడు మరింత రద్దీగా మారింది. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పంచుకున్న డేటా ప్రకారం, అసెస్మెంట్ ఇయర్ 2025-26లో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక ఆదాయాన్ని నివేదించిన వ్యక్తుల సంఖ్య 576కి పెరిగింది. ంజ 2024-25లో ఇదే సంఖ్య 415గా ఉంది. దేశంలో బిలియనీర్ల సంఖ్యలో పెరుగుదలను ప్రభుత్వం గమనించిందా అనే ప్రశ్నకు సమాధానంగా, ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఒక లిఖితపూర్వక సమాధానంలో ఈ గణాంకాలను అందించారు. కొన్నేళ్లుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందింది. స్టాక్ మార్కెట్ అనూహ్యంగా పుంజుకోవడం, స్టార్టప్‌ల విస్తరణ, కొత్త కర్మాగారాలు, పరిశ్రమలలో పెట్టుబడులు, డిజిటల్ వ్యాపారాల విస్తరణ, పెరుగుతున్న కార్పొరేట్ లాభాల ప్రభావం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. దీనికి అత్యంత స్పష్టమైన నిదర్శనం పార్లమెంటులో ప్రభుత్వం ఇటీవల గణాంకాలను సమర్పించింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకారం, 2025-26 అసెస్మెంట్ సంవత్సరంలో 576 మంది వ్యక్తులు తమ ఆదాయపు పన్ను రిటర్న్‌లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక స్థూల ఆదాయాన్ని ప్రకటించారు. ఐదు సంవత్సరాల క్రితం 2021-22లో ఈ సంఖ్య కేవలం 142 మాత్రమే. అంటే ఐదేళ్లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ సంపాదించే వ్యక్తుల సంఖ్య దాదాపు నాలుగు రెట్లు పెరిగింది. ఐటీఆర్‌లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక స్థూల ఆదాయాన్ని ప్రకటించిన వ్యక్తులను మాత్రమే ప్రభుత్వం లెక్కించింది.

రూ.100 కోట్లకుపైబడిన ఆదాయం ఉన్నవారు

2021-22 ఆర్థిక సంవత్సరంలో 142 మంది

2022-23లో 205 మంది

2023-24లో 395 మంది

2024-25లో 415 మంది 2025-26లో 576 మంది ఇది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు, భారతదేశంలో వేగంగా జరుగుతున్న సంపద సృష్టికి ఇది ఒక సంకేతం. అలాగే ఇది ఆదాయపు పన్ను పరిధిని కూడా బలోపేతం చేస్తుంది. పార్లమెంటులోని ప్రశ్న 'బిలియనీర్ల'ను ప్రస్తావించినప్పటికీ, బిలియనీర్‌కు తమ వద్ద అధికారిక నిర్వచనం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. దానికి బదులుగా, దేశంలోని అత్యధిక ఆదాయం సంపాదించేవారికి ప్రత్యామ్నాయంగా, రూ. 100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక ఆదాయాన్ని నివేదించే పన్ను చెల్లింపుదారుల ఆదాయపు పన్ను రిటర్న్ డేటాపై ఇది ఆధారపడింది. 100 కోట్ల క్లబ్ ఆవిర్భావం ప్రభుత్వానికి ఒక సానుకూల సంకేతంగా కూడా కనిపిస్తోంది. ఎక్కువ ఆదాయ ప్రకటనలు రావడం వల్ల ప్రత్యక్ష పన్ను వసూళ్లు పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల మౌలిక సదుపాయాలు, సామాజిక కార్యక్రమాలు, మూలధన వ్యయాల కోసం ప్రభుత్వానికి మరిన్ని వనరులు సమకూరుతాయి.

# కాక్ రోచ్ కు నిధులపై ఆరా...!

**న్యూఢిల్లీ** : కావలసినంత ఆహారం వచ్చింది. డ్రై ఫ్రూట్స్ ఊహించని విధంగా వచ్చాయి. మెడికల్ కిట్లు.. ఫాస్ట్ ఫుడ్.. డ్రింక్స్.. టెంట్లు.. రాళ్లు.. రప్పలు.. ఇవన్నీ ఆకాశరామన్న పంపించినట్టు పరుగులు పెట్టుకుంటూ వచ్చాయి. అసలు ఇవన్నీ ఎవరిచ్చారు.. ఎక్కడి నుంచి వచ్చాయి.. ఇంత ఖర్చు ఎవరు భరించారు.. అసలు ఆ పార్టీకి ఒక రూపం అంటూ లేదు. కనీసం క్షేత్రస్థాయిలో నిర్మాణం లేదు. కార్యకర్తలు లేరు. కేవలం సోషల్ మీడియా వేదికగా జరిగిన ప్రచారం ద్వారానే ఇంతటి ఉద్యమం పుట్టింది. మరి ఈ ఉద్యమం వెనుక ఉన్నది ఎవరు.. ఇప్పుడు ఈ విషయాలను బయట పెట్టే పనిలో పడ్డారు కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులు. కాక్రోచ్ జనతా పార్టీ లో అధికార ప్రతినిధిగా సౌరవ్ దాస్ కొనసాగుతున్నారు. ఈయనకు సంబంధించి బ్యాంక్ ఖాతా వివరాలను దర్యాప్తు సంస్థల అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి దిమ్మ తిరిగిపోయే నిజాలు తెలిసిపోయాయి. దీంతో కాక్రోచ్ జనతా పార్టీ వ్యవహారంలో అసలు కోణం వేరే ఉందని తెలుస్తోంది. భారతీయ జనతా పార్టీ నాయకులు.. జాతీయ వాదులు అనుమానించినట్టుగానే.. దీని వెనక పెద్ద వ్యవహారం సాగిందని.. విదేశీ శక్తులు ఉన్నాయని ఇప్పుడు తెలుస్తోంది. సౌరవ్ దాస్ ఖాతాలో కొన్ని సంవత్సరాలుగా లక్షల డాలర్లు జమవుతున్నాయి. ఆమధ్య ఆయనకు 30 మిలియన్ డాలర్లు ఇచ్చేందుకు ఓ సంస్థ ముందుకు వచ్చిందని సమాచారం. అయితే ఆ డబ్బులు ఆయన ఖాతాలో పడలేదని తెలుస్తోంది. 16 మిలియన్ డాలర్లను నార్వేజియన్ ఏజెన్సీ ఫర్ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ నో రాడ్ అనే సంస్థ ఇచ్చినట్టు సమాచారం. 2.4 మిలియన్ డాలర్లను లీడ్స్ ఫౌండేషన్ ఇచ్చినట్టు సమాచారం. తొమ్మిది లక్షల డాలర్లను ఓపెన్ సొసైటీ అనే సంస్థ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ స్థాయిలో డాలర్ల సొమ్ము రావడంతోనే ఉద్యమాన్ని ఈ స్థాయిలో నిర్వహించగలిగారని జాతీయవాదులు ఆరోపిస్తున్నారు. పైగా ఆయనకు 30 మిలియన్ డాలర్లు ఇస్తామని ఒక సంస్థ ఈమెయిల్ ద్వారా సమాచారం పంపించడం దర్యాప్తు సంస్థల అధికారులను కలవరపాటుకు గురి చేస్తోంది. ఎక్కడో విదేశాల్లో ఉన్న వ్యక్తులు.. ఇక్కడ ఉద్యమాలకు డబ్బు ఇవ్వడం ఏంటనేది అర్థం కావడం. మరోవైపు బొద్దింకలు ఆందోళనలు చేస్తున్నప్పుడు కెనడా వేదికగా కార్యాలపాలు సాగించే ఖలిస్థాన్ వేర్పాటు వాదులు తెర ముందుకు వచ్చారు. ఇండియాలో ఇదే స్థాయిలో ఆందోళనలు చేస్తే భారీగా డబ్బులు ఇస్తామని ప్రకటించారు. దీనినిబట్టి కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనల వెనుక విదేశీ శక్తులు ఉన్నాయని అర్థమవుతోంది. కేవలం డబ్బులు మాత్రమే కాకుండా ఆందోళనలు జరుగుతున్నప్పుడు అక్కడి యువత కోసం భారీగా ఆహారం వచ్చింది. దుస్తులు కూడా వచ్చాయి. ఇక రాళ్లు.. మెడికల్ కిట్లు.. డబ్బుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఇదంతా కూడా విదేశీ శక్తుల కుట్ర అని.. వారి మాయలో పడి మన విద్యార్థులు నాశనం కాకుండా ఉండడానికే ప్రభుత్వం ముందుగానే జాగ్రత్త పడిందని.. విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించిందని జాతీయ వాదులు అభిప్రాయపడుతున్నారు. వచ్చే రోజుల్లో ఈ విచారణ మరింత వేగవంతంగా సాగితే అసలు నిజాలు బయటికి వస్తాయని.. అప్పుడు ముసుగు వీరులు.. కుట్ర వీరులు.. విదేశీ శక్తుల చేతిలో తొత్తులుగా మారిన వారు బయటపడతారని జాతీయవాదులు చెబుతున్నారు


# ఈ సంకేతాలను నిర్లక్ష్యం చేయకండి....!


రక్తపోటు అకస్మాత్తుగా 200 దాటితే అది ప్రాణాంతకమైన 'హైపర్‌టెన్సివ్ క్రైసిస్' కావచ్చు. ఈ స్థితిలో గుండె, మెదడు, మూత్రపిండాలు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. సాధారణంగా రక్తపోటు 120/80 ఎఎఊణ ఉంటే దానిని ఆరోగ్యకరమైన స్థాయిగా పరిగణిస్తారు. కానీ ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, ఒత్తిడి కారణంగా చాలా మందిలో బీపీ స్థాయిలు అదుపు తప్పుతున్నాయి. ఒకవేళ మీ రక్తపోటు అకస్మాత్తుగా 200 దాటితే, వైద్య పరిభాషలో దీనిని 'హైపర్‌టెన్సివ్ క్రైసిస్' అని పిలుస్తారు.

ఇది అత్యంత ప్రమాదకరమైన స్థితి. ఈ సమయంలో శరీరంలోని కీలక అవయవాలైన గుండె, మెదడు, మూత్రపిండాలకు తక్షణమే నష్టం జరిగే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మెదడు గుండెపై తీవ్ర ప్రభావం అధిక రక్తపోటు నేరుగా మెదడులోని రక్తనాళాలపై ఒత్తిడిని పెంచుతుంది. బీపీ 200 దాటినప్పుడు మెదడులోని సున్నితమైన రక్తనాళాలు చిట్లిపోయే ప్రమాదం ఉంది, ఇది తక్షణమే పక్షవాతానికి దారితీస్తుంది. బాధితులు ఈ సమయంలో తీవ్రమైన తలనొప్పి, కళ్ళు తిరగడం, దృష్టి మసకబారడం లేదా స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలను ఎదుర్కొంటారు. అదేవిధంగా, రక్తాన్ని పంప్ చేయడానికి గుండెపై విపరీతమైన భారం పడుతుంది. ఇది గుండె కండరాలను బలహీనపరిచి, అకస్మాత్తుగా గుండెపోటు వచ్చేలా చేస్తుంది. సకాలంలో స్పందించకపోతే ఈ నష్టం శాశ్వతంగా మిగిలిపోయే అవకాశం ఉంది. అవయవాల వైఫల్యం.. అధిక రక్తపోటు కేవలం గుండె, మెదడుకే పరిమితం కాదు. ఇది మూత్రపిండాలలోని చిన్న రక్తనాళాలను దెబ్బతీస్తుంది, దీనివల్ల కిడ్నీలు ఫిల్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేసి మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తాయి. అలాగే కళ్ళలోని నరాలు దెబ్బతినడం వల్ల అకస్మాత్తుగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. అందుకే అధిక రక్తపోటును 'సైలెంట్ కిల్లర్' అని పిలుస్తారు. బయటకు ఎలాంటి తీవ్రమైన లక్షణాలు కనిపించకపోయినా, లోపల అవయవాలు క్షీణిస్తూ ఉండవచ్చు. ముఖ్యంగా బీపీ 200 దాటినప్పుడు శరీరం ఇచ్చే ప్రతి హెచ్చరికను గమనించడం ముఖ్యం. అత్యవసర సమయంలో ఏం చేయాలి? ఒకవేళ మీ ఇంట్లో ఎవరికైనా రక్తపోటు 200 లేదా అంతకంటే ఎక్కువ నమోదైతే, వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించాలి. సొంతంగా మందులు వేసుకోవడం లేదా ఇంటి చిట్కాలు పాటించడం వంటి పొరపాట్లు అస్సలు చేయవద్దు. బాధితుడిని ప్రశాంతంగా ఉంచడానికి ప్రయత్నించండి ఎక్కువ కదలికలు లేకుండా చూడండి. తక్షణ వైద్య సహాయం అందడం వల్ల రక్తపోటును క్రమంగా తగ్గించి అవయవాలు దెబ్బతినకుండా కాపాడవచ్చు. సాధారణ రక్త పరీక్షలు, క్రమం తప్పకుండా బీపీ చెక్ చేసుకోవడం ద్వారా ఇటువంటి అత్యవసర పరిస్థితులు రాకుండా నివారించవచ్చు.

# ఆహారపు అలవాట్లు ఆరోగ్యాన్ని శాసిస్తాయా..!

ఆధునిక జీవనశైలిలో ఫాస్ట్ ఫుడ్ సంస్కృతి పెరిగిపోయిన తర్వాత రకరకాల ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యాన్ని శాసిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఒక హాట్ డాగ్ తింటే మనిషి ఆయుష్షు 36 నిమిషాలు తగ్గుతుందనే వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా చక్కర్లు కొడుతోంది. వినడానికి ఇది కొంచెం ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ మిచిగాన్ విశ్వవిద్యాలయ పరిశోధకులు చేసిన ఒక లోతైన అధ్యయనం ఈ సంచలన విషయాలను వెల్లడించింది. మన నోటికి రుచిగా అనిపించే జంక్?ఫుడ్? మన శరీరంలోని అంతర్గత వ్యవస్థను ఎలా దెబ్బతీస్తాయో తాజా పరిశోధన స్పష్టం చేస్తోంది. కేవలం భయం పుట్టించడం కోసమే కాకుండా మనం తీసుకునే ఆహారం పట్ల అవగాహన పెంచడానికి ఈ గణాంకాలు ఎంతగానో తోడ్పడతాయి. నేచర్ ఫుడ్ పత్రికలో ప్రచురితమైన ఈ పరిశోధన ప్రకారం హాట్ డాగ్స్, బేకన్ ఇంకా సాసేజ్ వంటి ప్రాసెస్ చేసిన మాంసాలు ఆరోగ్యానికి అత్యంత హానికరమని తేలింది. కోసం సోడియం అంటే ఉప్పును, రకరకాల కొవ్వులను ఇంకా కొన్ని రకాల రసాయనాలను అధిక మొత్తంలో ఉపయోగిస్తారు. ఇవి రక్తపోటును పెంచడమే కాకుండా గుండె జబ్బులు, క్యాన్సర్ ఇంకా మధుమేహం వంటి ప్రాణాంతక వ్యాధుల ముప్పును వేగవంతం చేస్తాయి.



# ఏ నూనె ఆరోగ్యానికి మంచిది...?



మన వంటకాల్లో నూనె వాడకం రుచిని పెంచినప్పటికీ, అది మోతాదు మించితే ఆరోగ్యానికి ముప్పుగా మారుతుంది. ఐసీఎంఆర్ మార్గదర్శకాల ప్రకారం ఒక వ్యక్తి రోజుకు 20 మిల్లీలీటర్లకు మించి నూనె వాడకూడదు. ముఖ్యంగా మరిగించిన నూనెను పదే పదే వాడటం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

రిఫైన్డ్ నూనెల కంటే గానుగ నూనెలు శ్రేయస్కరమని, విభిన్న రకాల నూనెలను మారుస్తూ వాడటం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వారు సూచిస్తున్నారు. సరైన మోతాదు, నాణ్యమైన నూనె ఎంపికే ఆరోగ్యానికి రక్షణ కవచం. మన భారతీయ వంటకాల్లో నూనె అనేది విడదీయలేని భాగం. ఉదయం టిఫిన్ నుండి రాత్రి భోజనం వరకు ప్రతి దశలోనూ నూనెను విరివిగా ఉపయోగిస్తాం. అయితే, రుచి కోసం మనం వాడుతున్న అధిక నూనె మన ప్రాణాల మీదకు తెచ్చే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మారుతున్న జీవనశైలి కారణంగా దేశంలో ఒక్కో వ్యక్తి ఏడాదికి సగటున 23.5 లీటర్ల నూనెను వాడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

# కొబ్బరినీరు తెగ తాగేస్తున్నారా...?



దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్న వేళ, దాహార్తిని తీర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రకృతి సిద్ధమైన పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో కొబ్బరి నీరు వేసవిలో అత్యంత ప్రాచుర్యం పొందిన సూపర్‌డ్రింక్ గా మారింది.

సహజ ఎలక్ట్రోలైట్స్, శరీరానికి తక్షణ శక్తినిచ్చే గుణాలు ఉండటంతో ఫిట్‌నెస్ ప్రేమికుల నుండి సామాన్యుల వరకు అందరూ దీనిని అమృతంలా భావిస్తారు. చక్కెరతో కూడిన సాఫ్ట్ డ్రింక్స్‌కు ప్రత్యామ్నాయంగా ఇది అత్యుత్తమ ఎంపిక అనడంలో సందేహం లేదు. కొబ్బరి నీటిలో సుమారు 95 శాతం నీటితో పాటు పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి చెమట ద్వారా కోల్పోయిన ద్రవాలను భర్తీ చేయడానికి సహాయ పడతాయి. అయితే, అతిగా తాగడం వల్ల రక్తంలో పొటాషియం స్థాయిలు విపరీతంగా పెరిగి 'హైపర్‌కలేమియా' అనే పరిస్థితి ఏర్ప డుతుంది. దీనివల్ల కండరాల బలహీనత, గుండె కొట్టుకోవడంలో వేగం తగ్గడం లేదా పెరగడం వంటి అసమానతలు తలెత్తుతాయి. తీవ్రమైన సందర్భాల్లో ఇది గుండెపోటుకు కూడా దారితీయవచ్చు.

అందుకే కొబ్బరి నీటిని మితంగా తీసుకోవడం ప్రాణావసరం. ప్రపంచ ఆరోగ్య సంస్థ (చిఊూ) ప్రకారం, సాధారణ మంచి నీరే ప్రాథమిక హైడ్రేషన్ మూలంగా ఉండాలి తప్ప, కేవలం ఎలక్ట్రోలైట్ పానీయాలపైనే ఆధారపడకూడదు. అయితే, సహజ సిద్ధమైనది కదా అని అమితంగా కొబ్బరి నీరు తాగడం వల్ల ఊహించని ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.


# రుక్మిణి వసంత్ పారితోషికం తెలిస్తే షాక్ అవ్వాల్సిందే..!



దక్షిణాది యువ కథానాయిక రుక్మిణి వసంత్ ప్రస్తుతం వరుస అవకాశాలతో దూసుకెళ్తున్నారు. తాజాగా యష్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'టాక్సిక్' చిత్రంలో ఆమె కీలక పాత్రలో నటించారు. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహించిన ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది.ఇక 'టాక్సిక్' సినిమా కోసం రుక్మిణి వసంత్‌కు సుమారు రూ.3 కోట్ల పారితోషికం అందినట్లు తెలుస్తోంది. ఇటీవల ఆమె నటనకు మంచి గుర్తింపు రావడంతో రుక్మిణి వసంత్ మార్కెట్ కూడా గణనీయంగా పెరిగినట్లు తెలుస్తోంది. దీంతో దక్షిణాది చిత్ర పరిశ్రమలో అత్యంత డిమాండ్ ఉన్న యువ కథానాయికల్లో ఆమె ఒకరిగా నిలుస్తున్నారు. 'టాక్సిక్'లో యష్‌తో పాటు నయనతార, కియారా అద్వానీ, హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్లపై వెంకట్ కె. నారాయణ, యాష్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈ చిత్ర ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. భారీ తారాగణం, గ్రాండ్ విజువల్స్‌తో తెరకెక్కిన 'టాక్సిక్' ప్రేక్షకుల అంచనాలను ఎంతవరకు అందుకుంటుందో చూడాలి.

# ఓటీటీలో దుమ్మురేపుతున్న క్రైమ్ థ్రిల్లర్

కొంతమంది ప్రేక్షకులు థ్రిల్లర్ జోనర్ వెబ్ సిరీస్‌లను ఎంతో ఆసక్తిగా వీక్షిస్తుంటారు. అలాంటి వారి కోసం తాజాగా అమెజాన్ ప్రైమ్ వీడియో ఓ వెబ్ సిరీస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం ఈ సిరీస్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఇంతకీ ఆ వెబ్ సిరీస్ ఏంటంటే.. 'వదంది సీజన్ 2 (వదంది:ది మిస్టరీ ఆఫ్ మణి)'. ఇందులో శశికుమార్ ప్రధాన పాత్రలో నటించగా.. అపర్ణా దాస్, అనఘ, వివేక్ ప్రసన్న తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. ఆండ్రూ లూయిస్ దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్‌ను పుష్కర్-గాయత్రి నిర్మించారు. ఈ వెబ్ సిరీస్ కథ విషయానికి వస్తే.. ప్రభుత్వం ఓ హైవే నిర్మాణ పనులను ప్రారంభిస్తుంది. ఆ పనుల శంకుస్థాపన రోజే రెండు అస్థిపంజరాలు బయటపడతాయి. ఆ తర్వాత ఈ కేసు శశికుమార్ వద్దకు వస్తుంది. ఇంతకి బయటపడిన ఆ రెండు అస్థిపంజరాలు ఎవరివి? అసలు వారిని చంపింది ఎవరు? ఎందుకు హత్య చేశారు? అనే ఆసక్తికరమైన ప్రశ్నల చుట్టూ కథ సాగుతుంది. గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో ఆసక్తికరంగా సాగే ఈ వెబ్ సిరీస్‌లో మొత్తం ఎనిమిది ఎపిసోడ్‌లు ఉన్నాయి. ఒక్కో ఎపిసోడ్ సుమారు 40 నిమిషాల నిడివితో ఉంటుంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న ఈ వెబ్ సిరీస్.. క్రైమ్ థ్రిల్లర్స్‌ను ఇష్టపడే వారికి మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు.



# మానసిక ప్రశాంతత కోసం అలా చేశా : మమిత బైజు



ఈ మధ్యకాలంలో సినిమా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వాలని ఆసక్తి ఉన్నవారు ముందుగా సోషల్ మీడియాలో మంచి క్రేజ్ సంపాదించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సోషల్ మీడియాలో పాపులారిటీ వస్తే సినిమాల్లో అవకాశాలు దక్కిన సందర్భాలు చాలానే ఉండటంతో.. చాలా మంది ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. అలాగే కొత్తగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన బ్యూటీలతో పాటు సీనియర్ హీరోయిన్లు కూడా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ అప్పుడప్పుడు తమ అందచందాలతో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. సినిమాల్లో అవకాశాలు రావాలన్నా, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని కెరీర్‌లో మంచి స్థాయికి చేరుకోవాలన్నా.. ప్రస్తుతం సోషల్ మీడియా కూడా కీలకంగా మారిపోయింది. అలాంటి సమయంలో యంగ్ బ్యూటీ మమిత బైజు మాత్రం సోషల్ మీడియాకు దూరంగా ఉండనున్నట్లు ప్రకటించింది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. కొన్ని రోజుల పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. ప్రస్తుతం తాను మానసిక ప్రశాంతతను కోరుకుంటున్నానని, అందుకే సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చెప్పుకొచ్చింది. యంగ్ హీరోయిన్లు చాలామంది సోషల్ మీడియాలో తమ అందచందాలను ప్రదర్శిస్తూ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను పెంచుకుంటున్న సమయంలో.. మమత బైజు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనే నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరికొందరు మాత్రం మమిత బైజు ఈ విషయంలో ధైర్యమైన నిర్ణయం తీసుకుందని, ఆమె రూటే సపరేట్ అంటూ కామెంట్లు చేస్తున్నారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1,
Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com